

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1








సంపుటి;14 సంచిక;1 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్; మహేష్ యాదవ్ 01-01-2026 పేజీలు :12


# కొత్త సంవత్సరం వేళ ప్రజలకు సర్కారు గిఫ్ట్

**-రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర వేళ భారీ కానుకే ప్రకటించింది.**

**-4,497 కోట్ల ట్రూఅప్ చార్జీల నుంచి ఊరట**

పల్లె వెలుగు డిసెంబర్ 31




ఆ భారం మొత్తం భరించడానికి ప్రభుత్వం సంసిద్ధత. ఏపీఈఆర్సీకి లేఖ రాసిన అధికారులు. 2019-24 మధ్య వినియోగించిన విద్యుత్‌పై ఉపశమనం. ఇప్పటికే గత ఏడాది సెప్టెంబరులో రూ.923 కోట్ల ట్రూ డౌన్‌తో రికార్డు. కరెంటు చార్జీలు పెంచబోమన్న మాటను నిలబెట్టుకుంటున్న సీఎం చంద్రబాబు. అమరావతి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర వేళ భారీ కానుకే ప్రకటించింది. విద్యుత్ వినియోగదారులకు భారీ ఉపశమనమిచ్చే కబురు అందించింది. సుమారు రూ.4,497.89 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని జనంపై మోపకుండా.. ఆ మొత్తం తానే భరించేందుకు సిద్ధమైంది. గత సెప్టెంబరులో రూ.923 కోట్లను ట్రూడౌన్ చేసి రికార్డు స ృష్టించిన ప్రభుత్వం.. తాజాగా మరోసారి వినియోగదారులకు ఊరట కలిగించే నిర?యం తీసుకుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ 2024 ఎన్నికల్లో చంద్రబాబు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి కరెంటు భారాన్ని కూడా ప్రజలపై వేయలేదు. పైగా 2025 నవంబరు నుంచి ట్రూడౌన్‌లో భాగంగా వినియోగదారులు ఉపయోగించే ఒక్కో యూనిట్‌పై 13 పైసలు తగ్గింపు ఇస్తూ వస్తున్నారు. తాజాగా సుమారు రూ.4,498 కోట్ల భారాన్ని వారిపై మోపకుండా ఉపశమనం కలిగించే నిర?యం తీసుకున్నారు.

**రూ.12,771 కోట్లకు ప్రతిపాదిస్తే..**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) 2019-20 నుంచి 2023-24 వరకు వినియోగదారులు వినియోగించిన విద్యుత్‌కు సంబంధించిన ట్రూ అప్‌పై ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం.. మూడు డిస్కంలు విద్యుత్ సరఫరాకు అయిన ఖర్చుకు.. ఆదాయానికి మధ్య వ్యత్యాసం రూ.12,771.96 కోట్లుగా పేర్కొన్నాయి. ఈ మొత్తంలో రూ.8,274.07 కోట్లను ఏపీఈఆర్సీ అనుమతించలేదు. ఇందులో క్యారీయింగ్ కాస్ట్ రూ.4,149.70 కోట్లు, ఇతర ఖర్చులు, బిల్ డిస్కౌంటింగ్, బ్యాడ్ డెట్స్, షార్ట్ టర్మ్ రుణాల వంటివి ఉన్నాయి. ఏపీఈఆర్సీ తిరస్కరించిన మొత్తం తర్వాత నికర ట్రూ అప్ రూ.5,933.44 కోట్లకు తగ్గింది.

# హ్యామ్‌కు ఆర్బీఐ గ్యారెంటీ

పల్లె వెలుగు డిసెంబర్ 31



హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్)లో రోడ్లను అభివ ృద్ధి చేసేందుకు అవసరమయ్యే నిధులను తిరిగి చెల్లించే విషయమై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా...కాంట్రాక్టర్లు-ప్రభుత్వం-బ్యాంకర్లతో నోడల్ ఏజెన్సీ.. బ్యాంకులకు 15 ఏళ్ల పాటు చెల్లింపులు

సర్కారు విఫలమైతే ‘ఎస్క్రూ’ ద్వారా చెల్లించనున్న రిజర్వ్ బ్యాంకు కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులు తీసుకునేలా ఏర్పాటు. ఇప్పటికే ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్. త్వరలో క్యాబినెట్ ముందుకు ఫైల్. తొలి విడతలో 17,693 కోట్లతో 13,273 కి.మీ రోడ్ల అభివ ృద్ధి. హైదరాబాద్, డిసెంబరు 31: హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్(హ్యామ్)లో రోడ్లను అభివ ృద్ధి చేసేందుకు అవసరమయ్యే నిధులను తిరిగి చెల్లించే విషయమై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గ్యారెంటీ తీసుకోవాలని ప్రభుత్వం నిర?యించింది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలను అధికార యంత్రాంగం ఇప్పటికే పూర్తి చేసినట్టు సమాచారం. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని పలు రోడ్లను హ్యామ్ విధానంలో అభివ ృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి విడత కింద ఆర్అండ్‌బీలో రూ.11,399 కోట్లతో 5,824 కిలోమీటర్ల మేర రోడ్ల అభివ ృద్ధి పనులు (మొత్తం 419పనులు), పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.6,294కోట్లతో 7,449 కిలోమీటర్ల రోడ్ల పనులు(17ప్యాకేజీలు) చేపట్టాలని నిర?యించారు. హ్యామ్ విధానంలో చేపట్టనున్న పనులకు 40శాతం నిధులను ప్రభుత్వం ముందుగానే చెల్లించనుండగా, మిగతా 60శాతం నిధులను బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాల రూపంలో టెండరు పొందిన కాంట్రాక్టర్లే సమీకరించుకోవాల్సి ఉంటుంది. అయితే, తాము తీసుకున్న రుణాలకు సంబంధించిన చెల్లింపులు ఎలా చేస్తారు? ఎంత చేస్తారు? అనే అంశాలపై స్పష్టత కావాలని కాంట్రాక్టర్లు కోరారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోతే బ్యాంకుల్లో తమ కంపెనీలకు రేటింగ్‌లు తగ్గిపోవడంతో పాటు భవిష్యత్‌లో రుణాలు తీసుకునే వెసులుబాటు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కారణాలతోనే ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలు హ్యామ్ రోడ్ల కోసం టెండర్లు పిలిచినా.. కాంట్రాక్టర్లు పాల్గొనలేదు. ప్రత్యేక ఖాతా తెరిచి బ్యాంకులకు చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా.. కాంట్రాక్టర్లు స్పందించలేదు. దీనిపై మరింత లోతుగా పరిశీలన జరిపిన సర్కారు.. చివరకు హ్యామ్ చెల్లింపులపై ఆర్బీఐ గ్యారెంటీలు తీసుకోవాలనే నిర?యానికి వచ్చింది.

# సంచలనం సృష్టిస్తున్న వంగా బాబా జోస్యం

పల్లె వెలుగు డిసెంబర్ 31



బాబా వంగా.. ప్రపంచానికి పరిచయం అక్కర్లేని జ్యోతిష్కురాలు. ఆమె చెప్పినవన్నీ నిజం కావడంతో ... 2026లో ఆమె ఏం చెప్పిందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఆమె జోస్యం ప్రకారం.. బాబా వంగా.. ప్రపంచానికి పరిచయం అక్కర్లేని జ్యోతిష్కురాలు. ఆమె చెప్పినవన్నీ నిజం కావడంతో ... 2026లో ఆమె ఏం చెప్పిందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఆమె జోస్యం ప్రకారం.. 2026 చాలా భయంకరంగా ఉంటుందని చెప్పారు. దీంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. బాబా వంగా చెప్పినట్లు 2026 ఏం జరుగబోతోంది.. పూర్తి వివరాలు ఈ వీడియోలో చూసేయండి..

# భారత్- పాక్ ఘర్షణను మేమే ఆపాం

పల్లె వెలుగు డిసెంబర్ 31



భారత్-పాకిస్థాన్ మధ్య 2025, మే నెలలో జరిగిన సైనిక ఘర్షణను తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే 70 సార్లకు పైగా ప్రకటించగా.. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ ప్రకటన. తీవ్రంగా ఖండించిన భారత్.బీజింగ్/న్యూఢిల్లీ, డిసెంబరు 31: భారత్-పాకిస్థాన్ మధ్య 2025, మే నెలలో జరిగిన సైనిక ఘర్షణను తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే 70 సార్లకు పైగా ప్రకటించగా.. ఇప్పుడు దీనిపై చైనా పోటీకి వచ్చింది. మే 7 నుంచి 10వ తేదీ వరకు జరిగిన ఘర్షణ తమ మధ్యవర్తిత్వం వల్లే ఆగిందని చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ ఈ బుధవారం ప్రకటించారు. బీజింగ్‌లో అంతర్జాతీయ పరిస్థితులు, చైనా విదేశీ సంబంధాలు అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆసియా ఖండంలో అనేక సైనిక ఘర్షణలను చైనా తన దౌత్యం ద్వారా ఆపిందని చె ప్పుకొచ్చారు. ‘రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఎన్నడూ లేనంత స్థాయిలో ఈ ఏడాది (2025) దేశాల మధ్య సైనిక ఘర్షణలు, సరిహద్దు వివాదాలు చెలరేగాయి. వీటిని నివారించి, శాంతిని నెలకొల్పేందుకు మేము న్యాయమైన, సానుకూల విధానాలను అనుసరించాం. ఉత్తర మయన్మార్‌లో ఘర్షణతోపాటు ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమ వివాదం, భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు, పాలస్తీనా(హమాస్)- ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ఆపాం. ఇటీవల థాయ్‌లాండ్, కాం బోడియా మధ్య సరిహద్దు ఘర్షణను కూడా మేమే ఆపాం’ అని వివరించారు. చైనా ప్రకటనను భారత విదేశాంగ శాఖ ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ పోరాటం చేసింది నిజానికి పాకిస్థాన్‌తో కాదని చైనాతో అని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ తెలిపారు. చైనా ప్రకటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. జాతీయ భద్రత పెద్ద జోక్‌గా మారిందని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో ఎద్దేవా చేశారు. ఈ అంశంపై ప్రధాని ఇప్పటికైనా మౌనం వీడాలని డిమాండ్ చేశారు.

# పట్టాలు తప్పిన రైలు.. 13 మంది మృతి, 98 మందికి గాయాలు

పల్లె వెలుగు డిసెంబర్ 31




మెక్సికోలో ఇంటర్‌ఓషియానిక్ రైలు పట్టాలు తప్పింది. ఈ దురెటనలో 13 మంది మ ృతి చెందగా, 98 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉంది. డిసెంబర్ 29: మెక్సికో దేశ దక్షిణ రాష్ట్రమైన ఓక్సాకాలోని ఆసున్సియోన్ ఇక్స్టాల్టెపెక్ సమీపంలోని నిజాండా ప్రాంతంలో ఇంటర్‌ఓషియానిక్ రైలు (పసిఫిక్-గల్ఫ్ కోస్ట్ లైన్) పట్టాలు తప్పి ఘోర ప్రమాదం జరిగింది. ఈ దురెటనలో 13 మంది మ ృతి చెందగా, 98 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉంది. రైలులో సుమారు 250 మంది ప్రయాణికులు (241 ప్రయాణికులు, 9 మంది సిబ్బంది) ఉన్నారు. ఓక్సాకా-వెరాక్రూజ్ మధ్య లైన్ మార్గంలో కర్వ్ తీసుకుంటుండగా రైలు పట్టాలు తప్పి దాదాపు 7 మీటర్ల లోతైన గుంటలో పడిపోయింది. రైలు మెక్సికో నేవీ నిర్వహిస్తోంది. 2023లో ప్రారంభమైన ఈ మెగా ప్రాజెక్ట్.. పనామా కెనాల్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన కారిడార్. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, ఓక్సాకా గవర్నర్ సాలమోన్ జారా క్రూజ్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. సైన్యం, సివిల్ ప్రొటెక్షన్, అత్యవసర సేవలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడినవారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద కారణాలపై మెక్సికో అటార్నీ జనరల్ ఆఫీస్ దర్యాప్తు ప్రారంభించింది.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026


## ఐబొమ్మ రవి కేసులో మరికొన్ని విషయాలు వెలుగులోకి




పల్లె వెలుగు డిసెంబర్ 31

కస్టడీలో ఐ బొమ్మ రవి నుంచి సేకరించిన వివరాలను కోర్టుకు నివేదించిన పోలీసులు. ఏడు బ్యాంక్ ఖాతాలలో మొత్తం రూ.13.40 కోట్లు జమ అయ్యాయని వెల్లడి.రూ.3 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు కోర్టుకు వెల్లడి ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు ద్వారా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 12 రోజుల కస్టడీ విచారణ పూర్తి కావడంతో, పోలీసు అధికారులు రవి నుంచి సేకరించిన ముఖ్యమైన సమాచారాన్ని కోర్టుకు సమర్పించారు. మూవీ పైరసీ కోసం ఐబొమ్మ రవి రెండు రకాలుగా కొనుగోలు చేసేవాడని, సాధారణ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించి కొనుగోలు చేసినట్లు గుర్తించారు.రవికి సంబంధించి మొత్తం ఏడు బ్యాంకు ఖాతాలు ఉండగా, వాటిలో రూ.13.40 కోట్ల నగదు జమ అయినట్లు గుర్తించారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్ల ఆదాయం సంపాదించినట్లు సమాచారం. అలాగే తన సోదరి చంద్రికకు రూ.90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు గుర్తించారు. నగదు లావాదేవీలన్నీ రవి డాలర్ల రూపంలోనే చేశాడని పేర్కొన్నారు. రాకేశ్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్‌మార్క్ లైసెన్స్ పొందినట్లు గుర్తించారు. బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన డబ్బుతో రవి విలాసవంతమైన జీవితం గడిపాడని పేర్కొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో కార్యాలయాన్ని నిర్వహించాడని తెలిపారు. పైరసీ వ్యాపారం కోసం పది మందిని నియమించుకున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం రవి ఖాతాలో ఉన్న రూ.3 కోట్ల నగదును ఫ్రీజ్ చేసినట్లు కోర్టుకు సమర్పించిన నివేదికలో పోలీసులు పేర్కొన్నారు.

## కర్నూలు, కడప మీదుగా భారీ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్... కొత్త హైవేకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్




-నాసిక్-షోలాపూర్-అక్కల్‌కోట్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

పల్లె వెలుగు డిసెంబర్ 31

కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు రహదారి సూరత్-చెన్నై మధ్య ప్రయాణ సమయం 31 గంటల నుంచి 17 గంటలకు తగ్గింపు. రూ.19,142 కోట్ల అంచనా వ్యయంతో 6 వరుసల రహదారి నిర్మాణం. ఒడిశాలో జాతీయ రహదారి-326 విస్తరణకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్.దేశంలో మౌలిక సదుపాయాల కల్పన దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ , మహారాష్ట్రలోని నాసిక్-షోలాపూర్-అక్కల్‌కోట్ మధ్య 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.19,142 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు అనుసంధానం కానుంది. 374 కిలోమీటర్ల పొడవైన ఈ యాక్సెస్-కంట్రోల్డ్ హైవే నిర్మాణం ద్వారా పశ్చిమ, తూర్పు తీరాల మధ్య రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది. ఈ ప్రాజెక్టుతో సూరత్-చెన్నై మధ్య ప్రయాణ దూరం 201 కిలోమీటర్లు తగ్గనుండగా, ప్రయాణ సమయం ఏకంగా 31 గంటల నుంచి 17 గంటలకు పడిపోతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టును బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ టోల్ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. కేబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష?వ్ మాట్లాడుతూ, “ఈ రోజు నాసిక్-షోలాపూర్ కారిడార్ కు ఆమోదం లభించింది. ఇది అక్కల్‌కోట్ నుంచి కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు విస్తరిస్తుంది” అని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 251 లక్షల పనిదినాలు, పరోక్షంగా 313 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా.

## ఊపిరి పోసుకుంటున్న ఢిల్లీ: ఏడేళ్లలో కనిష్టానికి కాలుష్యం.. రికార్డు స్థాయిలో ‘క్లీన్ ఎయిర్’ డేస్!

పల్లె వెలుగు డిసెంబర్ 31

-2025లో మెరుగైన గాలి నాణ్యత




కొవిడ్ ఏడాది తర్వాత ఇదే అత్యుత్తమం .ఏడాది పొడవునా 79 రోజులు ‘మంచి’ గాలి. గత ఏడేళ్లలో రెండో అత్యుత్తమ రికార్డు. సతాలీతాలనిస్తున్న కఠిన చర్యలు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య కోరలు క్రమంగా సడలుతున్నాయి. దశాబ్ద కాలంగా వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులకు 2025 ఏడాది పెద్ద ఊరటనిచ్చింది. అధికారిక గణాంకాల ప్రకారం.. కొవిడ్ లాక్‌డౌన్ అమల్లో ఉన్న 2020 ఏడాదిని పక్కన పెడితే, గత ఏడేళ్లలో ఎన్నడూ లేని విధంగా 2025లో గాలి నాణ్యత (ఏక్యూఐ) అత్యుత్తమ స్థాయికి చేరుకుంది. ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న పటిష్ట చర్యలు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ వల్ల ఢిల్లీ గాలిలో విషతుల్యమైన రేణువుల సాంద్రత గణనీయంగా తగ్గినట్లు స్పష్టమవుతోంది. ఏక్యూఐ 0 నుంచి 100 మధ్య ఉంటే దానిని ‘మంచి/సంతృప్తికరమైన’ స్థితిగా పరిగణిస్తారు. 2025లో ఏకంగా 79 రోజులు ఢిల్లీలో గాలి ఇదే నాణ్యతతో ఉండటం విశేషం. 2018 నుంచి ఇప్పటివరకు (2020 మినహా) ఇదే అత్యధికం. 2024లో కేవలం 66 రోజులు, 2023లో 61 రోజులు మాత్రమే గాలి స్వచ్ఛరేగా ఉంది. కాలుష్యానికి ప్రధాన కారణమైన 2.5 స్థాయిలు భారీగా తగ్గాయి. 10 2018లో సగటున 241 ఉండగా, 2025 నాటికి అది 197 ’టకి తగ్గింది. 2.5 గత ఏడాది 104 ’ ఉండగా, ఈ ఏడాది అది 96 ’టకు పడిపోయింది.అత్యంత ప్రమాదకరమైన ‘సీవియర్ ప్లస్’ (తీవ్రమైన కాలుష్యం) రోజులు కూడా 2019లో 25 ఉండగా, ఈ ఏడాది కేవలం 8 రోజులకే పరిమితం కావడం గమనార్హం.నేషనల్ క్యాపిటల్ రీజియన్ కాలుష్య నియంత్రణ కమిషన్ 2021 నుంచి అమలు చేస్తున్న దీరకాలిక ప్రణాళికలే ఈ మార్పుకు కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. స్టబుల్ బర్నింగ్ (వ్యర్థాల దహనం) కట్టడి, వాహన కాలుష్యంపై ఆంక్షలు, పారిశ్రామిక నిబంధనలు ఏడాది పొడవునా అమలు చేయడం వల్ల ఫలితం కనిపిస్తోంది.శీతాకాలంలో, ముఖ్యంగా డిసెంబర్ నెలలో గాలులు మందగించడం వల్ల కాలుష్యం కొంత పెరిగినప్పటికీ, వార్షిక సగటు మాత్రం ఆశాజనకంగా ఉంది. ఇదే పద్ధతిలో చర్యలు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఢిల్లీ గాలి మరింత స్వచ్ఛరేగా మారుతుందని పర్యావరణ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పులిగుండాలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

-అడవుల సంరక్షణలో వీఎస్ఎస్‌ల పాత్ర కీలకం

-కల్లూరులో వీఎస్ఎస్ సమావేశ మందిరం ప్రారంభం



పల్లె వెలుగు డిసెంబర్ 31

పులిగుండాల అటవీ ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కల్లూరు మండల పరిషత్తు ఆవరణలో నూతనంగా నిర్మించిన వన సంరక్షణ సమితుల సమావేశ మందిరాన్ని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. కనకగిరి, పులిగుండాల అటవీ ప్రాంతం సుమారు 35 వేల ఎకరాల్లో విస్తరించి ఉందని తెలిపారు. విదేశాల్లోని ప్రముఖ పర్యాటక కేంద్రాలకు దీటుగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అపార అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. అడవులను కాపాడుకుంటూనే స్థానిక గిరిజనులకు ఉపాధి, ఆదాయం కల్పించేలా ఎకో--టూరిజం ప్రాజెక్టులను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వన సంరక్షణ సమితుల ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఒక సమితిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం పులిగుండాల విహార యాత్ర కోసం రెండు వాహనాలను ప్రారంభించి, వీఎస్ఎస్ సమితి సభ్యులకు కుటీర పరిశ్రమల యూనిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో పాటు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాదారులకు ఆర్‌బీఐ అలర్ట్: నేటి నుంచే కొత్త రూల్స్.. ఆ ఖాతాలు క్లోజ్!




పల్లె వెలుగు డిసెంబర్ 31

లావాదేవీలు లేని ‘డోర్మెంట్’ ఖాతాలపై వేటు. ఏడాది పాటు వాడని ఇన్-యాక్టివ్ అకౌంట్లు మూతపడే అవకాశం. జీరో బ్యాలెన్స్‌తో ఏళ్ల తరబడి ఖాళీగా ఉంటే అంతే సంగతులు. డిజిటల్ మోసాల కట్టడికే కఠిన నిర?యం. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెడుతున్న వేళ దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక హెచ్చరిక జారీ చేసింది. జనవరి 1 నుంచే అమలులోకి వస్తున్న ఈ కొత్త సంస్కరణల ప్రకారం.. నిబంధనలు పాటించని, నిరుపయోగంగా ఉన్న లక్షలాది బ్యాంకు ఖాతాలు మూతపడే అవకాశం ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచడానికి, ముఖ్యంగా పెరుగుతున్న డిజిటల్ ఫ్రాడ్స్ (మోసాలను) అరికట్టడానికి ఆర్‌బీఐ ఈ కఠిన నిర?యం తీసుకుంది. ఏయే ఖాతాలు ప్రమాదంలో ఉన్నాయి? కొత్త మార్గదర్శకాల ప్రకారం ప్రధానంగా మూడు రకాల ఖాతాలపై బ్యాంకులు చర్యలు తీసుకోనున్నాయి

**డోర్మెంట్ అకౌంట్లు**

వరుసగా రెండేళ్ల పాటు ఎటువంటి డిపాజిట్లు లేదా విత్‌డ్రాయల్స్ జరగని ఖాతాలను ‘డోర్మెంట్’గా పరిగణిస్తారు. ఇలాంటి ఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున, వీటిని బ్యాంకులు శాశ్వతంగా క్లోజ్ చేయవచ్చు.

**ఇన్-యాక్టివ్ అకౌంట్లు**

గడిచిన 12 నెలలుగా ఎటువంటి లావాదేవీలు నిర్వహించని ఖాతాలను ‘ఇన్-యాక్టివ్’ కేటగిరీలోకి చేరుస్తారు. వీటిని తిరిగి యాక్టివేట్ చేయకపోతే బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలుగుతుంది.

**జీరో బ్యాలెన్స్ ఖాతాలు**

దీరకాలంగా సున్నా బ్యాలెన్స్‌తో ఉంటూ, కేవైసీ అప్‌డేట్ చేయని ఖాతాలను కూడా బ్యాంకులు రివ్యూ చేస్తున్నాయి. అడ్మినిస్ట్రేటివ్ భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వీటిని తొలగించే అవకాశం ఉంది.

**ఆర్‌బీఐ ఎందుకు ఈ నిర?యం తీసుకుంది?**

బ్యాంకింగ్ రంగంలో భద్రతను కట్టుదిట్టం చేయడమే ఆర్‌బీఐ ప్రధాన ఉద్దేశం. వినియోగదారుల వాడకంలో లేని ఖాతాల ద్వారా మనీ లాండరింగ్ లేదా సైబర్ మోసాలు జరిగే ప్రమాదం ఉంది. అందుకే ప్రతి ఖాతాదారుడు తన ఖాతాను చురుగ్గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాలని ఆర్‌బీఐ సూచిస్తోంది.

గురువారం 01-01-2026

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1 RNI-APTEL/2012/46499



## కొత్త సంవత్సరానికి ముందస్తు కానుకగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

-జిల్లా వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పెన్షన్‌దారులకు జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒక రోజు ముందుగానే, డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్‌లో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన పెన్షన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని మొత్తం 2 లక్షల 16 వేల మంది పెన్షన్‌దారులకు రూ.92 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డిసెంబరు 31వ తేదీననే విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఆర్థిక భద్రతతో జీవించేందుకు ఈ పెన్షన్ పథకం ఎంతగానో దోహదపడుతోందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా పి4 (ప్రభుత్వ%-%ప్రైవేటు%-%ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలోని గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మను దత్తత తీసుకొని, వారి సంక్షేమం, బాగోగులు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఉన్నత స్థాయి ప్రజలు కూడా ముందుకు వచ్చి "బంగారు కుటుంబాలకు" చేయూతనిచ్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ జిల్లా వాసులకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నాలుగు వేల రూపాయల మొత్తంతో పాటు, నూతన సంవత్సరం సందర్భంగా పండ్లు, మిఠాయిలు కిట్ మరియు మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచే బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ ప్రారంభం

-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ నేటి నుంచే అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారి, సిబ్బంది మరియు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రెవెన్యూ డివిజన్‌కు డోన్ ఆర్డీఓ నరసింహులు ఇంచార్జి ఆర్డీఓగా పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. గతంలో బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలు నంద్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలో, అలాగే బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల మండలాలు డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేవని తెలిపారు. ఈ కారణంగా ప్రజలు తమ అవసరాల నిమిత్తం నంద్యాల లేదా డోన్ పట్టణాలకు వెళ్లాల్సి వచ్చి అనేక ఇబ్బందులు, వ్యయ ప్రయాసలు ఎదుర్కొనేవారని వివరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, బనగానపల్లి నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలాలను ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురావడం ఆనందకర పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త రెవెన్యూ డివిజన్ ద్వారా పరిపాలన మరింత వేగవంతమై, సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ప్రారంభమైన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ కార్యకలాపాలు ప్రజలకు మరింత ఉపయోగకరంగా, పారదర్శకంగా సాగాలని, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## నంద్యాల 2, 40 వార్డ్ లలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్









పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల టౌన్ 2, 40 వార్డ్ లలో లబ్ధిదారుకు స్వయంగా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . ఈ 2025 సంవత్సరం ఈరోజుతో అయిపోతుందని రేపు నూతన సంవత్సరం 2026 లోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఇంత ఒక పండగ వాతావరణం నెలకొనాలనే ఒక ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని ఫరూక్ తెలిపారు. అలాగే 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డిసెంబర్ 31 వ తేదీ నంద్యాల టౌన్ 2 మరియు 40 వార్డ్ లలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, 2 వార్డ్ టీడీపీ నాయకులు మహబూబ్ జెలాని, పుంగ జాకిర్, నబిరసూల్, కలామ్ ,ఖాజా .కొమ్మ శ్రీహరి, కరీం, జహంగీర్ మహబాషా ,ఫరూక్ , క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని, అక్బర్ బాషా,4 వార్డు కౌన్సిలర్ తబ్రేజ్, జాకిర్, సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

## కనకవీడు గ్రామంలో రీ సర్వే గ్రామసభ





నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 31

నందవరం మండలంలో కనకవీడు గ్రామాల్లో రీ సర్వే ప్రజలు భూమి రికార్డులు పరంగా హద్దులు చూపుతామని ఎమ్మార్వో శ్రీనివాసులు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు మహేష్, సర్వేర్ ఖాదర్ భాషా గ్రామ విఆర్వో రవి ,గ్రామ సర్వే శ్రీనివాసరెడ్డి, పంచాయత్ సెక్రెటరీ రామారావు , వెలోరే సలీం , డిజిటల్ అసిస్టెంట్ బజారి, వెంకట రాముడు, గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, అశోక్, క్రిష్టఫర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను ఎమ్మార్పీ రేటుకు మాత్రమే రైతులకు ఇవ్వాలి

-ఏ ప్రొడక్ట్ లింకు పెట్టకుండా రైతులకు విక్రయించాలి.






ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 31

ఎమ్మిగనూరు పట్టణంలో ఎరువుల దుకాణాలను పరిశీలించి డీలర్లకు తనికిలో భాగంగా ఫారం ఓ అన్ని ప్రొడక్ట్స్ ఇంక్లూడ్ చేసుకోవాలి, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలి, యూరియా లభ్యత గురించి ఫ్లెక్సీ మరియు ప్రైస్ /స్టాక్ బోర్డ్ అన్నీ కూడా ఎప్పటికప్పుడు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని డీలర్లను ఆదేశించడం అయినది ఇందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, మౌనిక ట్రేడర్స్, త్రివేణి ట్రేడర్స్ మరియు శ్రీ వెంకట రాజేశ్వరి ట్రేడర్స్ డీలర్ షాపులను సందర్శించి వారికి యూరియాను ఏ ప్రోడక్ట్తో లింకు పెట్టకుండా ఎమ్మార్పీ రేటుకే మాత్రమే రైతులు ఇవ్వలని డీలర్లను ఆదేశించడం అయినది.ఇందువెంట ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ అధికారి మహమ్మద్ ఖాద్రి వ్యవసాయ విస్తరణ అధికారి నర్సింహులు పాల్గొన్నారు.

## గుడిలో మన కానుకను హుండీలోకి వేసిన నేరుగా ఒక పేదవాడికి

-మన కానుక ఇచ్చిన దేవుడికి ఇచ్చినట్లే,

-సమాజ సేవతో సంతృప్తి గుమ్మల అబ్రహం




ఎమ్మిగనూరు, పల్లె వెలుగు డిసెంబర్ 31



ప్రతి ఒక్కరు ఉన్నదాంట్లో కొంత సమాజ సేవ చేయాలని ఎమ్మిగనూరు మండలంలోని కలుగోట్ల, నాగులాపురం గ్రామంలో దాదాపు 250 మందికి వితంతు మహిళలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ గుమ్మల చిట్టెమ్మ,గుమ్మల అబ్రాహాము మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాను. మనము ఉన్నదాంట్లో కొంత సేవ కార్యక్రమాలకు వెచ్చించాలన్నారు.అలాగే నూతన సంవత్సరంలో అందరూ కూడా నూతన వస్త్రాలు ధరించాలనే సంకల్పంతో దేవుడు నాకిచ్చిన ఈ యొక్క అవకాశాన్ని గుర్తు చేసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీస్తు సంఘం సంఘ కాపరి ఎస్ ఆనంద్ రాజు ,క్రీస్తు సంఘం పెద్దలు ఏ.రంగస్వామి, కె ప్రసాద్, కలగొట్ల టిడిపి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుమాల మోహన్, కలగొట్ల గ్రామ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమాల సురేష్ కలగొట్ల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 31

ఎమ్మిగనూరు పట్టణంలోని 5వ వార్డు నందు నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వ ృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మరియు తదితరులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను నిరంతరాయంగా చేరేటట్లు ఉండాలని సూచించారు. తదుపరి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వార్డులో నడుచుకుంటూ పలుచోట్ల పర్యటించి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, లైటింగ్ %ఁ% మౌలిక వసతులు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మెగా %ణూజ%, మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా పథకం, వైద్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు ప్రతి అర్హుడికి చేరేందుకు నిరంతరం క ృషి చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టౌన్, వార్డు నాయకులు, మునిసిపల్ కమీషనర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపైనే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపైన కేసు నమోదు చేస్తా,

-విద్యార్థులతో ర్యాలీ ఎస్సై తిమ్మారెడ్డి




నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 31

నందవరం గ్రామంలో నందవరం పోలీస్ స్టేషన్ నందవరం ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో డిసెంబర్ 31 సందఠరేగా రోడ్ సేఫ్టీ అవేర్నెస్ విద్యార్థులతో రాలి నిర్వహించారు డిసెంబర్ 31 సందఠరేగా జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకి బైకులు రోడ్ల పైన మద్యం సేవించి ఎవరైనా బైకులు నడిపితే వారి పైన ప్రత్యేక నిఘపెడతా గల్లీలోబస్టాండ్ లో ఇబ్బందిగా కలిగిస్తే మా పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి అని వారు తెలిపారు ప్రజలకు తెలియజేశారు కార్యక్రమంలో ఎస్సై తిమ్మారెడ్డి, కానిస్టేబుల్ మహిళ పోలీస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎదుటే కార్యకర్తకు అవమానం

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 31



మండల కేంద్రంలో సంక్షేమ పథకాలలో శంకుస్థాపనలు భాగంగా ఎమ్మెల్యే బి. వి జయ నాగేశ్వర్రెడ్డి ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి కోసం ఏర్పాటు చేయడం కోసం నందవరం ఎస్సీ కాలనీలో శంకుస్థాపన కోసం వస్తున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పూలమాలతో రెడీగా ఉన్న మాచవరం గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి మరికొందరు కార్యకర్తలు ఎమ్మెల్యే కి పూలమాలలు వేయడానికి వస్తున్న సమయంలో మండల కన్వీనర్ మాచాపురం మాజీ సర్పంచ్ ఖాసిం వలి వాళ్ళను గమనించి సుధాకర్ రెడ్డిని తోసి వేయడం జరిగింది అని విలేకరుల సమావేశంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నందవరం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి పూలమాలతో సత్కరించాలని ఎస్సీ కాలనీలలో ఎన్టీఆర్ స్రవంతి భూమి పూజ కోసం వస్తున్నారని తెలవడంతో మన ప్రియతమ ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి పూలమాల చేయడానికి దగ్గరికి వెళ్లడంతో అక్కడే ఉన్న మాజీ సర్పంచ్ మండల కన్వీనర్ ఖాసీం వలి నన్ను తో చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కూడా టిడిపి పార్టీ కండవు కప్పుకొని పార్టీలో చేరామని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరమన్నారు. మమ్మల్ని ఈ విధంగా అవగాహన పరచడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం ఎమ్మెల్యే బి వి కి తెలియజేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో 2025 సంవత్సరంలో రెండవ విడత ప్రతిష్టాత్మకం గా " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం







పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో 662 సెల్ ఫోన్ లను రికవరీ చేసి భాదితులకు అంధచేయడం జరిగినది. వాటి విలువ సుమారుగా 1,22,47,500/- రూపాయలు ఉంటుందని తెలిపారు.నంద్యాల జిల్లాలో ఈ సంవత్సరంలో మొత్తం 1170 మొబైల్ లను రికవరీ చేయడం జరిగినది మొత్తం వాటి విలువ 2,06,29,000 /- రూపాయలు అన్నారు.మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాలమేరకు మరియు కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపిఎస్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆద్వర్యంలో మొబైల్ రికవరీచేయడం జరిగింది.ఈ మొబైల్ లను వివిద రాష్ట్రలనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి 662 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి బాదితులకు అప్పగించడమైనది.వీటి విలువ సుమారు 1,22,47,500/-రూపాయలు ఉందని అన్నారు.జిల్లాలోనే అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 662 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ బుధవారం బాధితులకు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ మరియు వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం , బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ లతో పాటు ప్రజల ఆస్తిని కాపాడాల్సిన భాద్యత పోలీసులపై ఉంటుందని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టుకున్నా వ్యక్తి మిస్సింగ్ మొబైల్స్ కి సంబందిచిన వివరాలు పోర్టల్ నందు నమోదు చేసి కంప్లయింట్ చెయ్యవలెను లేదా ఈ మొబైల్ నెంబర్ కు 9121101107 వాట్సప్ యాప్ ద్వార హాయ్ అని మెసేజ్ చేయాలి. మీకు ఒక సి ఈ ఐ ఆర్ అనే పోర్టల్ కి సంబందించిన ఒక లింక్ వస్తుంది. ఆ లింక్ ని క్లిక్ చేసి మీ వివరాలను నమోదు చేసిన యెడల పోలీస్ వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పైన కనపరిచిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో కృషిచేసిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గౌతమి ని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




-205 మంది ఏపీఎస్పీ ట్రైనీ కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం

-డిటిసిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నూతనంగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్లు శిక్షణా కాలంలో క్రమశిక్షణతో మెలగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు. బుధవారం కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డిటిసి) లో శిక్షణ పొందుతున్న 205 మంది ఏపీఎస్పీ ట్రైనీ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

**సాంకేతికతపై పట్టు సాధించాలి:**

మారుతున్న నేరాల సరళిని దృష్టిలో ఉంచుకుని పోలీసు ఉన్నతాధికారులు శిక్షణలో అనేక మార్పులు చేశారని ఎస్పీ తెలిపారు. 9 నెలల పాటు సాగే ఈ శిక్షణలో ఇండోర్, ఔట్ డోర్ అంశాలతో పాటు టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్, మరియు ఆయుధాల వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని సద్వినియోగం చేసుకుని వృత్తిపరంగా నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి:**

శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష అని ఎస్పీ గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే కానిస్టేబుళ్లు, మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు.

**ఉచిత వైద్య శిబిరం:**

కర్నూలు అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ఎస్పీ పరిశీలించారు. ముందుజాగ్రత్త చర్యగా అభ్యర్థులందరికీ టీటీ ఇంజెక్షన్లు వేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి వైస్ ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్, వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, అమిలియో హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎర్ర మట్టి రవాణా టిప్పర్లు సీజ్

మహానంది, పల్లె వెలుగు




మహానంది మండల పరిధిలోని గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిలో తిరుగుతున్న రెండు ఎర్రమట్టి టిప్పర్లను నంద్యాల జిల్లా మైన్స్ అండ్ జియాలజీ ఆఫీసర్ వేణుగోపాల్ సీజ్ చేశారు. బుధవారం తెల్లవారుజామున వజ్రాల ఎర్ర వంక వాగు సమీపంలో జెసిబి మిషన్ ద్వారా తవ్వి ఎర్ర మట్టిని అక్రమంగా టిప్పర్లతో తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి మహానంది పోలీస్ స్టేషన్కు తరలించారు. విజిలెన్స్ దాడులు నిర్వహించడంతో తెలుసుకోని మిగతా టిప్పర్ల ఎర్రమట్టిని అక్కడికక్కడే కుప్పలుగా వదిలేసి వెళ్ళిపోయారు. మహానంది- సిరివెళ్ల మండలాల వారు పూర్వం నుంచి పోలేరమ్మ, శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలకు, పొలాలకు, మహాదేవపురం గ్రామానికి సౌకర్యంగా వెళ్లే రాస్తాను జెసిబి యంత్రంతో పది అడుగుల మేరకు తవ్వి ఇటుక బట్టిలకు తరలిస్తున్న గత వారం రోజులుగా అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు, రైతులు తెలిపారు.దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కులకు బ్రేకులు వేసేవారే కనిపించడం లేదని చర్చించుకుంటున్నారు. నంద్యాల- గాజులపల్లె రహదారి నిత్యం రద్దీ ప్రాంతం కావడంతో వాహనాలు అతివేగంగా మట్టిని తీసుకు వెళ్తున్న సమయంలో, ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి ఎర్ర మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గురువారం 01-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ప్రగతి పథంలో ముందుకు

**-2025లో పరిపాలనకు కొత్త దిశ చూపిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

2025 సంవత్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. ప్రజలకు చేరువైన పరిపాలనతో జిల్లాలోని సమస్యలకు వేగవంతమైన పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యంగా పాలన కొనసాగించామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీనే 97 శాతం వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు.వ్యవసాయ రంగంలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణాన్ని పెంచినట్లు తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా సాధారణ పండ్ల తోటల విస్తీర్ణానికి అదనంగా 10 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించామని, నూతనంగా ఆయిల్ ఫామ్, యాపిల్ వంటి పంటల సాగును జిల్లాలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. చేపల ఉత్పత్తి రంగంలో 44 వేల మెట్రిక్ టన్నుల నుంచి 67 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచినట్లు తెలిపారు.పరిశ్రమల రంగంలో ఈ ఏడాది రెండు నూతన సిమెంట్ పరిశ్రమలను... అల్ట్రాటెక్, రామ్‌కో ఫ్యాక్టరీలను జిల్లాకు తీసుకువచ్చామని తెలిపారు. అలాగే రూ.78.87 కోట్ల పెట్టుబడితో 1,476 సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 5,560 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. పర్యాటక రంగాభివృద్ధిలో భాగంగా శ్రీశైలంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సహకారంతో నూతన ఫోర్ స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టామని, దైవిక్ హోటల్, విటిఎస్ హాస్పిటాలిటీ సంస్థల ద్వారా మరో రెండు హోటళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు 15 వేల ఎకరాల భూమిని కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని చెంచులు, యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా జిల్లాలో 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ, కార్పొరేట్ సామాజిక నిధులతో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు.జాతీయ రహదారులు 167కె, 340బి, 340సి నిర్మాణాలకు సంబంధించి 100 శాతం భూసేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. మోంథా తుఫాను సమయంలో తక్షణ చర్యలు చేపట్టి ప్రజలను రక్షించినట్లు



వివరించారు. పిజిఆర్ఎస్‌ను పగడ్బందీగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించామని తెలిపారు.కాగిత పాలనకు స్వస్తి చెప్పి జిల్లా స్థాయిలో 100 శాతం ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం జరుగుతోందని, డివిజన్, మండల కేంద్రాల్లోనూ ఈ-ఆఫీస్ పూర్తిస్థాయిలో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఇనిషియేటివ్స్, మొక్కల నాటకం, రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చురుకుగా పాల్గొంటోందని చెప్పారు. ఫీల్డ్ విజిట్స్, గ్రామస్థాయి పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్ధ అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 2026లో మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# సేవా పథంలో ఛారిటబుల్ సొసైటీ: అనాథ పిల్లలకు పుస్తకాల పంపిణీ, అన్నదానం











**-తల్లిదండ్రుల జ్ఞాపకార్థం డాక్టర్ నాగేశ్వరయ్య కుటుంబ సభ్యుల వితరణ**

**-వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సమాజ సేవలో తమవంతు బాధ్యతగా ఛారిటబుల్ సొసైటీ మరోమారు తన ఉదారతను చాటుకుంది. హాస్పిటల్ అధినేత డాక్టర్ జి. నాగేశ్వరయ్య, వారి ధర్మపత్ని జి. లక్ష్మీదేవి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, ఈ ఏడాది కూడా స్థానిక 'విజ్ఞాన పీఠం' లోని అనాథ పిల్లలకు బుక్స్ పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**పిల్లలకు భరోసా ఇవ్వడమే పరమార్థం:**

ఈ సందర్భంగా డాక్టర్ జి. నాగేశ్వరయ్య మాట్లాడుతూ.. వ్యక్తిగత వేడుకలైన పుట్టినరోజులు, పెళ్లి రోజులను ఆడంబరాలకు పోకుండా, ఇలాంటి అనాథ ఆశ్రమాల్లోని పిల్లల మధ్య జరుపుకోవడం వల్ల ఎంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. "మన సంబరాల్లో ఈ పిల్లలను భాగస్వాములను చేయడం ద్వారా వారికి సమాజం అండగా ఉందనే భరోసా ఇచ్చినవాళ్లం అవుతాం. భావితరాలకు, ముఖ్యంగా మన పిల్లలకు సేవా గుణాన్ని అలవాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది" అని ఆయన ఆకాంక్షించారు.

**కుటుంబ సమేతంగా సేవా కార్యక్రమం:**

ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరయ్య దంపతులతో పాటు వారి కుమారులు, కుమార్తెలు అయిన డాక్టర్ కావ్యా, డాక్టర్ చందన, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ కౌశిక్ కృష్ణ కూడా పాల్గొని పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, పుస్తకాలను అందజేశారు. విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న పిల్లలకు అవసరమైన తోడ్పాటు అందించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సేవా కార్యక్రమంలో హాస్పిటల్ మెయింటనెన్స్ సిబ్బంది కుమార్, అనిల్, బాలాజీ మరియు విజ్ఞాన

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి**

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలంలో కూటమి నాయకులకు, అధికారులకు, రైతులకు, ప్రజలకు గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త అవకాశాలు, సరికొత్త ఆనందాలతో ప్రజలందరి జీవితాలు నిండి పోవాలని, ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు.2026 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు.నూతన సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని కోరుకున్నారు.?

# అనారోగ్యంతో ఇస్సాకు మృత నివాళు లర్పించిన టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి



నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 31

నందవరం మండలం హాలహర్వి గ్రామంలో టిడిపి నాయకులు జి దుబ్బన్న మామ ఇస్సాకు అనారోగ్యంతో మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మ ృతి చెందిన ఇస్సాకు భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మ ృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మ ృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి మండల కార్యదర్శి యం ప్రభుదాసు,నాయకులు చిన్న దావీదు,సురేష్,ఆటో ఆనంద్,ప్రభాకర్,జయన్న, సంసోన్,బోయ బుడ్డ రంగన్న,కళ్ళు గోవిందు, దుబ్బన్న, భూషణం,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో గోషామహల్ ఎమ్మెల్యే



మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో హైదరాబాద్ లోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కుటుంబ సమేతంగా బుధవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఏఈవో మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026

# ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలతో ఆరోగ్యం.




రుద్రవరం. పల్లె వెలుగు:

మండల కేంద్రం రుద్రవరంలోని రుద్రమదేవి మహిళా సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయం మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయంలో విజయ గాథలు మరియు మెలకువలు భూసారం మరియు వాతావరణంలో మార్పులు పంటలపై ప్రభావం తెగుళ్ల మరియు పురుగుల సస్యరక్షణపై సమీక్షించడం జరిగినది. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ కూరగాయలు విషపూరితంగా మారి ఆరోగ్యాలు నాశనం అవుతున్నాయి .కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గర ఖాళీ స్థలంలో కూరగాయల కిచెన్ గార్డెను వేసుకోవాలని సూచించారు. కావున రసాయన పురుగు మందులు తగ్గించి ప్రక ృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. ఎన్ ఎం ఎన్ ఎఫ్ గ్రామాలలో కే ఏపీ గురించి సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం సలాం మండల వ్యవసాయ అధికారి సుమతి ఏపీఎం వసంత, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, ఎటిఎం హరి బాబు, ఎంప్టీ, ఎఫ్ఎం టి,యూనిట్ ఇన్చార్జ్ లు, సిడిఎఫ్, ఐ సి ఆర్ పి లు, టీ ఐ సీఆర్పీలు, వివో ఏలు, సీసీలు రైతులు హాజరు కావడం జరిగింది.

# పదవి వీరమణ పొందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

సుధీరకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఆర్మడు రిజర్వుడు విభాగం లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు బుధవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాసులు ను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు మధుసుధన్ రావు, కేశవరెడ్డి, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సై ప్రదీప్, పదవి వీరమణ పొందిన పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.?

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి విశేష స్పందన: కల్లూరు తహసీల్దార్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నిషేధిత భూముల జాబితా (22) మరియు చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌కు మండలంలో విశేష స్పందన లభిస్తోందని కల్లూరు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం (30/12/2025) మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున అర్జీలు అందినట్లు ఆయన పేర్కొన్నారు.నేడు అందిన అర్జీల వివరాలు:మంగళవారం ఒక్కరోజే మొత్తం 143 అర్జీలు అందినట్లు తహసీల్దార్ వెల్లడించారు. గ్రామల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:యాపర్లపాడు: 112 పర్ల: 19 నాయకల్లు: 09 చెట్ల మల్లాపురం: 03 ఈ అర్జీలపై పూర్తిస్థాయి క్షేత్రస్థాయి విచారణ జరిపి, త్వరితగతిన జిల్లా కలెక్టర్ వారికి నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు. దీంతో కల్లూరు మండలంలో ఇప్పటివరకు అందిన మొత్తం అర్జీల సంఖ్య 315కు చేరిందని వివరించారు. రేపే చివరి అవకాశం-- వినియోగించుకోండి భూ సమస్యల



పరిష్కారానికి నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రేపటితో (డిసెంబర్ 31) ముగియనుంది. ఈ సందరరేగా తహసీల్దార్ కీలక సూచనలు చేశారు: షెడ్యూల్ తేదీలలో తమ గ్రామాల్లో అర్జీలు



ఇవ్వలేకపోయిన వారు రేపు నేరుగా కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్జీ సమర్పించిన అనంతరం తప్పనిసరిగా రసీదు పొందాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఈ చివరి అవకాశాన్ని రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్యాలెండరు మారినా మారని బ్రతుకులు

-కొత్త పెన్షన్ల ఊసే లేదు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 31 : 2025

సంవత్సరానికి సంబంధించిన పాత క్యాలెండర్ కు తెరపడింది. నేటి నుండి నూతన సంవత్సరానికి శ్రీకారం ఏర్పడింది. కొత్త సంవత్సరంలో క్యాలెండర్ మారినప్పటికీ పేదల బతుకులలో మాత్రం ఎలాంటి మార్పులు చోటు చేసుకోవడం లేదు. గత అనుభవాలను తలచుకుంటూ సామాన్య ప్రజలు రైతులు నెమరరు వేసుకుంటున్నారు. గత ఏడాది నవంబర్ నెలలో ముంతా తుఫాను స ృష్టించిన ప్రభంజనం కారణంగా రైతాంగాన్ని కోలుకొని విధంగా దెబ్బతీసింది. పంట చేతికొచ్చే సమయంలో తుపాను తాకిడి కారణంగా నంద్యాల జిల్లాలో కర్నూలు కడప కాల్వ కింద ఉన్న రైతులతో పాటు చెరువుల కింద వరి పంటను సాగు చేసిన రైతులు ఆర్థికంగా నష్టాల పాలైపోయారు. తుఫాను కారణంగా నీట మునిగిపోయిన వరి ధాన్యానికి నాణ్యత లేదంటూ దళారులు తక్కువ ధరతో ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైపోయింది. ప్రస్తుతం ధాన్యం ధరలకు రెక్కలు రావడంతో అన్నదాతలు అల్లాడిపోతూ ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచ సూత్రాల అమలు పేరుతో ప్రజలకు దగ్గర అయ్యే ప్రయత్నం చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం సమీపిస్తున్నప్పటికీ కొత్త పెన్షన్ల మంజూరుకు పూనుకోలేదు. అనర్హులు పెన్షన్లు పొందుతున్నారు అన్న ఐవీఆర్ఎస్ సమాచారంతో గత ఏడాది విచారణకు శ్రీకారం చుట్టింది. ఇతర జిల్లాల నుండి ప్రత్యేక అధికారులను నియమించి అనర్హుల జాబితాను ప్రకటించారు. బండి ఆత్మకూరు మండలంలో దాదాపు 280 మంది పెన్షన్లకు అర్హులు కారని కూడా గుర్తించారు. వారంతా పెన్షన్లకు అర్హులు కాదని కూడా ప్రకటించడం జరిగింది. తర్వాత ఏం జరిగిందో కానీ తొలగించిన వారందరూ పెన్షన్లకు అర్హులంటూ ప్రకటించి ప్రభుత్వం అభాసు పాలైంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే అనర్హుల పెన్షన్లను తిరిగి పునరుద్ధరించారంటూ విమర్శలు వినవచ్చాయి. ఇక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యే నిధుల విషయంలో కూడా ఆంక్షలు విధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండే ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులవుతారు అంటూ లక్ష్మణ రేఖ గీసేశారు.ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భర్తను కోల్పోయిన అభాగ్యులు, ప్రమాదాల వశాత్తు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన వారందరీ కుటుంబాలన్నీ ప్రస్తుతం దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. అష్ట కష్టాలు పడి బతుకు బండిని లాగించేస్తున్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు మంజూరు అయితే తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆశించారు. అయితే కొత్త పెన్షన్ల మంజూరు విషయంలో ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం పేదలను నిరుత్సాహ పరుస్తూ ఉంది. మొన్నటికి మొన్న ఓ గ్రామంలో కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు గ్రామంలో దండోరా వేయించారు. దీంతో చాలామంది పేదలు వికలాంగులు సచివాలయం వద్దకు చేరుకొని దరఖాస్తులు సమర్పించేందుకు తహతలాడిపోయారు. తీరా అక్కడ అధికారులను సంప్రదించిన మేరకు ప్రభుత్వం కొత్త పెన్షన్లకు ఎలాంటి ప్రకటన చేయలేదని సచివాలయ అధికారులు ప్రకటించడంతో దరఖాస్తుదారులు నిరాశతో వెను దీర్ఘాల్సి వచ్చింది. ఇలా ఒక్కొక్క గ్రామంలో 40 నుండి 50 మంది దాకా పెన్షన్లు పొందినందుకు అర్హత సంపాదించారు. కొత్త సంవత్సరంలో నైనా ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందేమోనని గంపెడాశతో ఎదురుచూస్తూ ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలి

-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్" లో భాగంగా నంద్యాల జిల్లాలో 53 గ్రామాలను నాల్గవ దశ ( ఫేజ్) కు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాలన్నిటిలో ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీలు మరియు గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రీ-సర్వే కార్యక్రమంలో కీలకమైన దశ అయిన గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ ఈ నెల రెండవ తేదీ నుండి ఈ 53 గ్రామాలన్నిటిలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. ఈ సందరరేగా సంబంధిత రైతులందరికీ ఇప్పటికే నోటీసులు అందజేయడం జరిగిందని తెలిపారు. కావున రైతులందరూ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, తమ వద్ద ఉన్న భూమి సంబంధిత పత్రాలు (డాక్యుమెంట్లు), ఫోటోలు తదితర వివరాలను సర్వే బ ృందానికి అందజేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూస్వామ్య హక్కుల స్పష్టత, భవిష్యత్ సమస్యల నివారణకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల రైతులందరూ బాధ్యతతో పాల్గొని, రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు




మహానంది, పల్లె వెలుగు

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు.ఏవో మాట్లాడుతూ..రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులపై ద ృష్టి సారించాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి వ్యవసాయంలో సుస్థిరత పొందాలన్నారు. జీవన ఎరువుల వాడకం ద్వారా పర్యావరణాన్ని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు,గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

గురువారం 01-01-2026

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# మహిళల ఆరోగ్యం కోసం 'సఖి సురక్ష' కవచం: మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదీ ఖానా వేదికగా 'సఖి సురక్ష' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' లక్ష్యంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 35 ఏళ్లు పైబడిన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అండగా నిలవడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బుల ముందుగా గుర్తించడం జరుగుతుందని రక్తహీనత, విటమిన్ మరియు ప్రోటీన్ లోపాలపై ప్రత్యేక ద ృష్టి సాధించడం జరుగుతుందన్నారు . రొమ్ము, గరాశేయ మరియు నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ వంటి సమస్యలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు, 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్, ఏడాదికి 4 సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు మరియు అవసరమైనప్పుడు రెఫరల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, సీఎంఎం విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై ర్యాలీ నిర్వహించిన ఎస్సై రాజా కుళ్ళాయప్ప





గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 31

రోడ్డు ప్రమాదల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజా కుళ్లాయప్ప హెచ్చరించారు. గూడూరు పట్టణంలో బుధవారం విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం వేడుకల పేరుతో అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపితే అట్టివారిపై కఠిన చర్యలతో పాటు రూ 10,000 జరిమానా జైలు శిక్ష వేధించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల ద్వారా కర్నూలు జిల్లాలో ఎక్కువ మంది చనిపోవడం జరిగిందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రమాదాలను నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాత్రి సమయంలో బైకులకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దం కలిగించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే బైక్లను కూడా సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

-కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ

డిసెంబర్ 31 పల్లెవెలుగు:

కోదాడలో దళితుడు మాదిగ కులానికి చెందిన కర్ల రాజేష్ మ ృతి పై హైకోర్టు సిట్టింగ్గ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మ ృతి కి కారణమయిన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయం నందు కలిసి కర్ల రాజేష్ మ ృతికి కారణమయిన చిలుకూరు ఎస్సై పై చర్యలు చేపట్టాలని, రాజేష్ మ ృత దేహానికి రిపోస్ట్ మార్టం చేయాలని చేయాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు మ ృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చిలుకూరు ఎస్సై ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. మ ృతికి కారకుడైన చిలుకూరు ఎస్సై గా పనిచేసిన సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని, కారకులైన సిఐ,డిఎస్పీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం చేసిన వారు వీడియో తీసిన వారు అగ్రకులానికి చెందిన వారేనని మండిపడ్డారు. జనవరి నెల 10 వ తేదిన కోదాడ లో కర్ల రాజేష్ సంతాపసభ నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు, సామాజిక న్యాయం కోరే ప్రజాసంఘాలతో తమ పోరాటం ఉద ృతం చేస్తామని తెలిపారు. కర్ల రాజేష్ నవంబర్ 16న మ ృతి చెందాడని డిసెంబర్ 31 వరకు కూడా కుట్రలు చేసి కేసును కనుమరుగు చేసేలా జై భీమ్ సినిమా కథ మాదిరిగా కర్ల రాజేష్ లాకప్ డెత్ అనంతరం పోలీసుల వ్యవహార శైలి వుందని అన్నారు. నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులచే రీ పోస్టుమార్టం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బచ్చులకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి



రాజు మాదిగ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బోడ సునీల్ మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లపట్ల క ృష? మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు దున్న శ్యామ్ బట్టు గోపి మాదిగ న్యాయవాదులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లయ్య మాదిగ, దాసరి వెంకన్న మాదిగ ములకలపల్లి మల్లేష్ మాదిగ, గ్యార కనకయ్య మాదిగచింత సతీష్ మాదిగ, నాయకులు మేడి క ృష? మాదిగ, సిరిపంగి లింగస్వామి మాదిగ ములుగురి రాజు మాదిగ, కొండేటి గోపి మాదిగ గుగ్గిళ్ళ సామ్సన్ మాదిగ, మోహన్ మాదిగ, గంట భిక్షపతి, మిరియాల చిన్ని మాదిగ, మొండికత్తి గోపీచంద్, గట్టు గోపి మాదిగ, విద్యాసాగర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముత్తుకూరు గౌడప్ప యాదవ్ 224 వ వర్ధంతి



నంద్యాల . డిసెంబర్ 31 . (పల్లె వెలుగు ):

ముత్తుకూరు గౌడప్ప యాదవ్ 224 వ వర్ధంతి సందరరేగా ప్రత్యేకమైన వ్యాసం ఆయన వర్ధంతి సందరరేగా నంద్యాల లోని జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ముత్తుకూరు గౌడప్ప -- ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తీర్నకల్ గ్రామంలో జన్మించిలిఆయన వర్ధంతి సందరరేగా భారత స్వాతంత్ర్య చరిత్ర అనగానే సాధారణంగా 1857 సిపాయిల తిరుగుబాటు గుర్తుకు వస్తుంది. అది భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తొలి జాతీయ స్థాయి సైనిక ఉద్యమంగా గుర్తింపు పొందింది. అయితే ఈ గుర్తింపుకు ముందే, దేశంలోని అనేక ప్రాంతాల్లోప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటనలు చోటుచేసుకున్నాయి. అలాంటి పోరాటాలు అధికారిక చరిత్ర పుటల్లో పెద్దగా చోటు దక్కించుకోలేకపోయినా, ప్రజల జ్ఞాపకాల్లో మాత్రం అవి సజీవంగానే నిలిచాయి.అటువంటి మరచిపోయిన కానీ చారిత్రకంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన పోరాటమే రాయలసీమలో జరిగిన తిరుగుబాటు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు ధరించి పోరాడి, చివరకు 1801 డిసెంబర్ 31న ఉరిశిక్షకు గురైన వ్యక్తి ముత్తుకూరు గౌడప్ప యాదవ్.(1857కి సరిగ్గా 56 సంవత్సరాల ముందే, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన తొలి గ్రామీణ తిరుగుబాటుదారులలో ఆయన ఒకరు.చారిత్రక నేపథ్యం: దత్తమండలాలు మరియు ప్రజల అణచివేత 1799లో టిప్పు సుల్తాన్ పరాజయం తరువాత, నిజాం నవాబు రాయలసీమ ప్రాంతాన్ని (దత్తమండలాలు ) బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి అప్పగించాడు. 1799%-- %1800 మధ్యకాలంలో ఈ ప్రాంతంలో పరిపాలనా మార్పు ప్రారంభమై, బ్రిటీష్ పరిపాలన ప్రత్యక్షంగా స్థాపితమైంది. ఈ దశ నుంచే రాయలసీమ ప్రజలు కొత్త పాలనా విధానాల ప్రభావాన్ని అనుభవించడం ప్రారంభించారు.?

# నూతన గ్రామ పాలన ఆఫీసర్స్ (జిపిఓ) మండల కమిటీ ఎన్నిక

-అధ్యక్షులు మేదరి భద్రయ్య



-ప్రధాన కార్యదర్శిగా నరేష్

మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి డిసెంబర్ 31



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన అధికారుల కమిటీ సూచనల మేరకు మొగుళ్ళపల్లి మండల తహసిల్దార్ అలాగే గిర్ధావర్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలం జిపిఓ (గ్రామ పాలన ఆఫీసర్స్ )కమిటీని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు :-మేదరి భద్రయ్య ఉపాధ్యక్షులు :-గిద్దెమారి మణెమ్మ ప్రధాన కార్యదర్శి :- సట్ల నరేష్ కోశాధికారి :- నాలిక రవి గౌరవ అధ్యక్షులు :కూరపాటి రవీందర్ కార్యవర్గ సభ్యులు :-1.ఎలగొండ రాజు 2.మేకల శైలజ 3.దసారపు వసంత %అబ% ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది అనంతరం నూతన మండల అధ్యక్షులు భద్రయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పజెప్పిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026

## బొల్లంపల్లి సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే



వెల్దండ డిసెంబర్ 31 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కార్యకర్తలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్ కస్తూరి ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ రామక ృష?, మరియు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని, గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకుపోవడంతో, ఆయన సానుకూలంగా స్పందించి గ్రామాభివ ృద్ధికి సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,మాజీ ఎంపీపీ జయప్రకాష్,సర్పంచ్ ప్రసాద్ గౌడ్, ఉపసర్పంచ్ రామక ృష?, మార్కెట్ డైరెక్టర్ యాదయ్య, వార్డు సభ్యుడు అందోజు శిరీష శ్రీనివాస్ చారి, వెంకటేష్, అల్లే నరేష్, వద్యావత్ అనూష, కట్ట పద్మమ్మ, లస్కర్ వెంకటేష్, కానుగుల రమేష్, ఎండి రాజ్ మహమ్మద్,మాజీ సర్పంచ్ లాలూ నాయక్, భోజా చారి , కానుగుల పర్వతాలు,అంజయ్య, గోలి ప్రతాప్ రెడ్డి, నర్సిరెడ్డి, నరసింహ, శేఖర్, శ్రీశైలం, సత్తూరి శేఖర్, మొకురాల శ్రీకాంత్, కట్ట సైదులు, కట్ట రాములు, కట్ట జంగయ్య, కొర్ర శివ నాయక్, కొమ్ము దశరథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ మోత్యా నాయక్, పడాల వెంకటేష్, కొమ్ము రవి, జక్కుల పెద్దయ్య, పకాడి వినోద్ కుమార్, పోలే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ..మార్కెట్ చైర్మన్

వెల్దండ డిసెంబర్ 31 పల్లె వెలుగు దినపత్రిక : వెంకన్న మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ రామక ృష?, వార్డు సభ్యులు అందోజు శిరీష శ్రీనివాస్ చారి,అల్లె నరేష్, వెంకటేష్, అనూష,కట్ట పద్మమ్మ పాలకవర్గాన్ని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, బండోని పల్లి సర్పంచ్



ఎనుముల సంగీత శేఖర్ రెడ్డిలు ఘనంగా సన్మానించడం జరిగింది. బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న పాలకవర్గాన్ని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగుల యాదయ్య, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి క ృష?, కానుగుల రమేష్, ఎండి రాజ్ మహమ్మద్, మాజీ సర్పంచ్ లాలు నాయక్, అంజయ్య, బోజాచారి, కొమ్ము రవి, జక్కుల పెద్దయ్య, మోత్యా నాయక్,రమేష్ నాయక్, నేనావత్ లోక్య నాయక్, బుజ్యా నాయక్ , నేనావత్ శ్రీను నాయక్,కానుగుల సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన మహిళకు ఆర్థిక సహాయం అందజేత.

**-బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు..కానుగుల జోగయ్య కన్యాకుమారి.**

వెల్దండ డిసెంబర్ 31 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిట్టి శైలజ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి బాధితురాలిని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 6 వేల



రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, వార్డు సభ్యులు సిరసనగండ్ల శేఖర్, సీనియర్ నాయకులు కొమ్ము నాగేష్, పిల్లి శ్రీను, మధిరం మల్లేష్, కోట్ల శేఖర్, కూన భాస్కర్, జంగిలి రవికుమార్, గొడుగు శివ, కట్ట అనిల్, వాన రాశి శేఖర్, కురుమిద్దె సురేష్, మానపాటి శ్రీశైలం, శంకర్, సాయికుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం రచ్చ: నంద్యాల బస్టాండ్ హాట్‌స్పాట్





నంద్యాల పల్లెవెలుగు డిసెంబర్ 31: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది. ప్రజలు పెద్ద సంఖ్యలో పూల బొకేలు, పూల మాలలు, స్వీట్లు, కేకులు, కోల్డ్ డ్రింక్స్ తదితర వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. ప్రత్యేకంగా సామ్ ఫ్లవర్స్ వద్ద బొకేలు కొనుగోలు చేసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు. యువత, కుటుంబ సభ్యులు, ప్రయాణికులు నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించేందుకు సిద్ధమవుతున్నారు. బస్టాండ్ ప్రాంతం అంతటా పండుగ వాతావరణం నెలకొనగా, వ్యాపారులు కూడా మంచి వ్యాపారం జరుగుతోందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తున్నారు.

## సీనియర్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

పల్లెవెలుగు డిసెంబర్ 31: సీనియర్ కాంగ్రెస్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి మోకాలి శస్త్రచికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జానారెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు కనుక్కున్న సీఎం భేటీకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్న వైనం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డిని పరామర్శించారు. ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న జానారెడ్డి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ముఖ్యమంత్రి తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. సీనియర్ నేత ఆరోగ్యం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1946 జూన్ 20న జన్మించిన జానారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు స ృష్టించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా, తెలంగాణ శాసనసభలో ప్రతిపక్ష




నాయకుడిగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

## ఈడీ సోదాలు.. ఢిల్లీలో రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల ఆభరణాలు స్వాధీనం

పల్లెవెలుగు డిసెంబర్ 31: మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్న ఇంద్రజిత్ సింగ్ యాదవ్‌దసన్నిహితుడి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ నగదు, ఆభరణాలు, రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు స్వాధీనం మనీలాండరింగ్ కేసులో భాగంగా ఢిల్లీలోని ఓ నివాసంలో ఈడీ అధికారులు జరిపిన సోదాల్లో సుమారు రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, అలాగే రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక సూట్‌కేసులోనే రూ.8.80 కోట్ల విలువైన బంగారం, వజ్రాభరణాలను గుర్తించారు. హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్ పలు మనీలాండరింగ్ కేసుల్లో నిందితుడు. యూఏఈ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతను ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.ఈ నేపథ్యంలో ఢిల్లీలోని అతని సన్నిహితుడు అమన్ కుమార్ నివాసంలో సోదాలు నిర్వహించగా, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు, ఆస్తి పత్రాలు లభ్యమయ్యాయని ఈడీ అధికారి ఒకరు తెలిపారు. ఇంద్రజిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని వెల్లడించారు. దోపిడీ, ఫైనాన్షియర్ల కోసం సెటిల్‌మెంట్లు, బెదిరింపు చర్యలకు సంబంధించి హర్యానా, ఉత్తర ప్రదేశ్ పోలీసులు అతనిపై 14కు పైగా ఎఫ్ఐఆర్‌లు, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేశారని తెలిపారు.




## కొత్త లేబర్ కోడ్స్: వేతనాల స్వరూపం మారనుంది!

పల్లెవెలుగు డిసెంబర్ 31: నాలుగు కొత్త లేబర్ కోడ్స్‌పై ముసాయిదా నియమాలు జారీ. మారనున్న వేతనం నిర్వచనం.. అలవెన్సులు 50 శాతం మించరాదు. పీఎఫ్, గ్రాట్యుటీ లెక్కింపుపై స్పష్టత ఇచ్చిన కేంద్రం 2026 ఏప్రిల్ 1 నుంచి పూర్తిస్థాయిలో అమలుకు సన్నాహాలు అభిప్రాయాల సేకరణకు 30 నుంచి 45 రోజుల గడువు దేశంలో కార్మిక చట్టాల సరళీకరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కొత్తగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్‌కు సంబంధించిన ముసాయిదా నిబంధనలను బుధవారం విడుదల చేసింది. 2026 ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలనే లక్ష్యంతో, ప్రజాభిప్రాయ సేకరణకు ఈ డ్రాఫ్ట్ రూల్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ కొత్త నిబంధనల్లో 'వేతనం' నిర్వచనాన్ని స్పష్టంగా పేర్కొనడం అత్యంత కీలకాంశం. దీని ప్రకారం బేసిక్ పే, కరవు భత్యం , రిటైనింగ్ అలవెన్స్ మాత్రమే వేతనంగా పరిగణిస్తారు. ఉద్యోగికి చెల్లించే మొత్తం వేతనంలో అలవెన్సులు 50 శాతానికి మించకూడదు. ఒకవేళ అలవెన్సులు 50 శాతం దాటితే, ఆ అదనపు మొత్తాన్ని కూడా వేతనంలో కలిపి దాని ఆధారంగానే ప్రావిడెంట్ ఫండ్ , గ్రాట్యుటీ వంటివి లెక్కిస్తారు. ఈ మార్పుతో, కంపెనీలు తక్కువ బేసిక్ పే చూపిస్తూ పీఎఫ్, గ్రాట్యుటీలను తగ్గించేందుకు అవకాశం ఉండదు.అయితే, పరార్మెన్స్ ఆధారిత ఇన్సెంటివ్స్, ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్ , వేరియబుల్ పే వంటివి ఈ 50 శాతం నిబంధన పరిధిలోకి రావని స్పష్టం చేశారు. గ్రాట్యుటీ నిబంధనల్లోనూ మార్పులు చేశారు. ఇకపై ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ఏడాది సర్వీస్ పూర్తయితే గ్రాట్యుటీ వర్తిస్తుంది.



గురువారం 01-01-2026

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# గణతంత్ర వేడుకల్లో హిస్టారికల్ ప్రారంభం

# తొలిసారి ఆర్మీ జంతు బృందం కవాతు




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
జనవరి 26న గణతంత్ర వేడుకలో యానిమల్ కంటిజెంట్ కవాతులో ఒంటెలు, గుర్రాలు, డేగలు, ఆర్మీ జాగిలాలు కవాతు బృందంలో భద్రత కోసం సైనికులు ఉపయోగించే జంతువులు ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో వచ్చే సంవత్సరం జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర వేడుకల కవాతులో తొలిసారి యానిమల్ కంటింజెంట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కవాతులో రెండు ఒంటెలు, నాలుగు గుర్రాలు, నాలుగు డేగలు, పది స్వదేశీ ఆర్మీ జాగిలాలు, ఇప్పటికే సేవల్లో ఉన్న మరో ఆరు జాగిలాలు ఈ బృందంలో ఉండనున్నాయి. రీమౌంట్ అండ్ వెటర్నరీ కార్ప్స్ (ఆర్వీసీ) విభాగానికి చెందిన శిక్షణ పొందిన జంతువులను ఈ కవాతులో ప్రదర్శించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత సవాళ్లతో కూడిన సరిహద్దుల వద్ద భద్రత కోసం సైనికులు ఉపయోగించే జంతువులు ఈ బృందంలో ఉన్నాయి. లడఖ్‌లోని శీతల ఎడారులలో కార్యకలాపాల కోసం ఇటీవల చేరిన బాక్ట్రియన్ ఒంటెలు ఈ కవాతులో నాయకత్వం వహించనున్నాయి. విపరీతమైన చలి, 15,000 అడుగుల కంటే ఎత్తులో అసాధారణ పరిస్థితుల్లో ఈ ఒంటెలు 250 కిలోల వరకు బరువును మోయగలవు. అదే సమయంలో తక్కువ నీరు, ఆహారంతో ఎక్కువ దూరం కూడా ప్రయాణించగలవు.

# తిరుమలలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి చెందుతున్నారు:

# -టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్. ఏర్పాట్లపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడి. లడ్డూ కౌంటర్ల పనితీరు, లడ్డూల నాణ్యతపై సానుకూల స్పందన. పండుగ సందర్భంగా రోజుకు 4.8 లక్షల లడ్డూల తయారీ. భక్తుల సౌకర్యమే లక్ష్యమని స్పష్టం చేసిన ఛైర్మన్ బీఆర్ నాయుడు. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. దర్శన క్యూలైన్లు, మహాద్వారం వద్ద భక్తులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈసారి టీటీడీ చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, ఎలాంటి అసౌకర్యం కలగలేదని చెప్పారని బీఆర్ నాయుడు తెలిపారు. అనంతరం ఛైర్మన్ బీఆర్ నాయుడు లడ్డూ కౌంటర్లను తనిఖీ చేశారు. లడ్డూల విక్రయాలు, సిబ్బంది పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైనన్ని లడ్డూలు అందుబాటులో ఉండటం, అన్ని కౌంటర్లు నిరంతరాయంగా పనిచేస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. లడ్డూల రుచి, నాణ్యత విషయంలో కూడా భక్తుల నుంచి మంచి స్పందన వచ్చిందని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రోజుకు సుమారు 4.8 లక్షల లడ్డూలు తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారని ఛైర్మన్ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని కౌంటర్లు తెరిచి ఉంచి నిరంతర సేవలు అందించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. భక్తుల సౌకర్యమే ప్రథమ లక్ష్యంగా టీటీడీ పనిచేస్తుందని ఈ సందర్భంగా బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

# 2026లో రెట్టింపు అభివృద్ధికి హామీ...


# ప్రజలకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు అని వ్యాఖ్య**

**-డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించామని వెల్లడి**

**-2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ**

**-ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు**




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. “2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు” అని ఆయన అభివరి?ంచారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ‘మొంథా’ తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే సేవల్లో ఉన్న మరో ఆరు జాగిలాలు ఈ బృందంలో ఉండనున్నాయి. రీమౌంట్ అండ్ వెటర్నరీ కార్ప్స్ (ఆర్వీసీ) విభాగానికి చెందిన శిక్షణ పొందిన జంతువులను ఈ కవాతులో ప్రదర్శించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత సవాళ్లతో కూడిన సరిహద్దుల వద్ద భద్రత కోసం సైనికులు ఉపయోగించే జంతువులు ఈ బృందంలో ఉన్నాయి. లడఖ్‌లోని శీతల ఎడారులలో కార్యకలాపాల కోసం ఇటీవల చేరిన బాక్ట్రియన్ ఒంటెలు ఈ కవాతులో నాయకత్వం వహించనున్నాయి. విపరీతమైన చలి, 15,000 అడుగుల కంటే ఎత్తులో అసాధారణ పరిస్థితుల్లో ఈ ఒంటెలు 250 కిలోల వరకు బరువును మోయగలవు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు” అని ఆయన అభివరి?ంచారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి “హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ” లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.

## సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
అపారెల్ పార్కును సందర్శించిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పార్కును ఏర్పాటు చేసినట్లు వెల్లడి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లలోని అపారెల్ పార్కును సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నేత కార్మికులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. అపారెల్ పార్కులో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటి వరకు కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆయన పేర్కొన్నారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి లోపు వర్కర్ టు ఓనర్ పథకం లబ్ధిదారులను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని కేటీఆర్ అన్నారు. అపారెల్ పార్కును రూ.400 కోట్లతో ఏర్పాటు చేసింది తామేనని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. అంతకుముందు కేటీఆర్ సిరిసిల్ల పట్టణ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి, అనంతరం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. అంతకుముందు జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.

## ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ న్యూ ఇయర్ విషెస్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఏపీ ప్రజలకు సేవ చేస్తున్నారని ప్రశంస ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక అని కొనియాడిన పవన్. పేదవాడి జీవితం మారేది అధికారుల చిత్తశుద్ధి వల్లేనని వ్యాఖ్య. 2026లో మరింత వేగంగా పనిచేసి వికసిత్ ఆంధ్రాను నిర్మిద్దామని పిలుపు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ సహా అన్ని విభాగాల అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక అని ఆయన అభివరి?ంచారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చి తమ సొంత ఊళ్లను వదిలి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేస్తున్న అధికారుల త్యాగాలను తాము లోతుగా గుర్తిస్తున్నామని, వారి సేవలకు కృతజ్ఞతలు అని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీలో తాము విధానాలను, చట్టాలను రూపొందిస్తే.. వాటికి క్షేత్రస్థాయిలో ప్రాణం పోసేది అధికారులేనని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులుగా తాము దిశానిర్దేశం మాత్రమే చేస్తామని, కానీ సామాన్యుడి జీవితం నిజంగా మారాలంటే అది అధికారుల చిత్తశుద్ధి, పరిపాలన దక్షతపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీ పునర్నిర్మాణం అనేది ఒక సమిష్టి స్వప్నమని, దీనిని సాకారం చేయడంలో అధికారుల భుజస్కందాలపైనే పెద్ద బాధ్యత ఉందని గుర్తుచేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026

## రిటైర్మెంట్ ముందు గొప్ప మనసు.. రూ.5 లక్షలతో విద్యార్థులకు విమాన యాత్ర!




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
విద్యార్థులకు విమాన యాత్ర చేయించిన హెడ్మాస్టర్. సొంత పొదుపు నుంచి రూ.5 లక్షలు ఖర్చు చేసిన ఉపాధ్యాయుడు. తొలిసారి విమానం ఎక్కిన 24 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. రిటైర్మెంట్ ముందు స్ఫూర్తిదాయక చర్యకు పూనుకున్న బీరప్ప అందగి. బెంగళూరులో విద్యాసంస్థలు, పర్యాటక ప్రదేశాల సందర్శన. కరా?టకలోని ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సొంత డబ్బుతో 24 మంది విద్యార్థులను విమానంలో బెంగళూరుకు తీసుకెళ్లి, వారిలో కొత్త ఆశలు నింపారు. ఈ ఆదర్శవంతమైన సంఘటన కొప్పల్ జిల్లాలోని బహద్దూరిబండి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరప్ప అందగి, తన పొదుపు నుంచి సుమారు రూ.5 లక్షలు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయం, రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవించే కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులకు బయటి ప్రపంచాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర?యం తీసుకున్నారు. వచ్చే ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్న బీరప్ప, పాఠశాలలోని 5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఒక ప్రత్యేక మెరిట్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ ఆధారంగా ప్రతి తరగతి నుంచి ఆరుగురిని ఎంపిక చేశారు. మొత్తం 24 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, పాఠశాల అభివ ృద్ధి కమిటీ సభ్యులతో కలిపి 40 మంది బ ృందం తోరనగల్లులోని జిందాల్ విమానాశ్రయం నుంచి స్టార్ ఎయిర్ విమానంలో బెంగళూరుకు బయలుదేరింది. విద్యార్థులతో పాటు బ ృందంలోని చాలామందికి ఇదే తొలి విమాన ప్రయాణం కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తల్లిదండ్రులు, గ్రామస్థులు విమానాశ్రయానికి వచ్చి భావోద్వేగాల మధ్య వారికి వీడ్కోలు పలికారు.

## ఈరోజు ఫెయిల్ అవండి!: ఇదే నూతన సంవత్సర చివరి సందేశం అంటూ సజ్జనార్ ఆసక్తికర ట్వీట్




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
ఎవరూ మద్యం తాగి వాహనం నడపవద్దని సూచన
పరీక్షలలో 35 మార్కులు వస్తే గట్టెక్కినట్లేనని వ్యాఖ్య. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మాత్రం ఔట్ అయినట్లేనని వెల్లడి. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "నూతన సంవత్సర వేడుకలకు ఇది నా చివరి సందేశం" అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈరోజు ఫెయిల్ కావడానికి ప్రయత్నించండని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ మీరు పాస్ అయితే చంచల్‌గూడ జైలుకు పంపించబడతారని, అక్కడ ఉచిత భోజనం ఉంటుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. విద్యా పరీక్షలలో 35 మార్కులు వస్తే ఉత్తీరు?లైనట్లేనని, కానీ డ్రంక్ అండ్ డ్రైవ్ మీటర్‌లో 35 (బీఏసీ) దాటితే మాత్రం అనర్హులవుతారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలలో ఫెయిలైతే ఏడాది మాత్రమే నష్టపోతామని, కానీ రోడ్డు మీద తేడా కొడితే జీవితం ఆగమవుతుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మన రోడ్లు రక్తసిక్తం కావడానికి తాము అంగీకరించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. యువత బాధ్యత కంటే మద్యం ఎక్కువ అని భావిస్తే, చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన అన్నారు. నూతన సంవత్సర బహుమతిగా ఆసుపత్రి బిల్లులు చెల్లించడం లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడం కాకుండా, సురక్షితంగా ఇంటికి వెళ్లడం మంచిదని ఆయన సూచించారు. తాగి వాహనం నడపడాన్ని హైదరాబాద్ పోలీసులు ఏమాత్రం సహించరని ఆయన స్పష్టం చేశారు.

## జనవరి 1 నుంచి టీవీలు, ఫ్రిజ్‌లకు స్టార్ రేటింగ్ తప్పనిసరి

**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
వివిధ ఉపకరణాలపై స్టార్ లేబులింగ్‌ను తప్పనిసరి చేసిన కేంద్రం. గెజిట్ జారీ చేసిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ. డీప్ ఫ్రీజర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌పార్మర్‌లకు కూడా నిబంధన వర్తింపు. 2026 జనవరి 1 నుంచి రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, ఎల్పీజీ గ్యాస్ స్టవ్‌లు, కూలింగ్ టవర్లు, చిల్లర్స్‌తో సహా అనేక ఉపకరణాలపై కేంద్ర ప్రభుత్వం స్టార్ లేబులింగ్‌ను తప్పనిసరి చేసింది. ఈ మేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. బీఈఈ ప్రకారం, డీప్ ఫ్రీజర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ ఇన్వర్టర్లకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు, డైరెక్ట్ కూల్ రిఫ్రిజిరేటర్లు, డీప్ ఫ్రీజర్లు, ఫ్లోర్ స్టాండింగ్ టవర్లు, సీలింగ్, కార్నర్ ఏసీలు, కలర్ టీవీలు, అల్ట్రా హై డెఫినిషన్ టెలివిజన్ వంటి వాటిపై స్టార్ లేబులింగ్ స్వఛ్ఛందంగా ఉంది. అయితే, దీనిని నూతన సంవత్సరం నుంచి తప్పనిసరి చేస్తున్నారు. స్టార్ లేబులింగ్ ఉపకరణాల జాబితాను ఎప్పటికప్పుడు నవీకరిస్తామని అధికారిక వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎయిర్ కండిషన్లు, ఎలక్ట్రిక్ సీలింగ్ టైప్ ఫ్యాన్లు, స్టేషనరీ స్టోరేజ్ టైప్ ఎలక్ట్రిక్ వాటర్ హీటర్, వాషింగ్ మెషీన్, ట్యూబలర్ ఫ్లోరో సెంట్ ల్యాంప్స్, ఎల్ఈడీ ల్యాంప్స్‌కు




ఈ నిబంధన తప్పనిసరిగా ఉంది. ఈ ఉపకరణాల కోసం ప్రజల అభిప్రాయాన్ని కూడా బీఈఈ స్వీకరించింది.

## జైశంకర్, పాకిస్థాన్ స్పీకర్ మధ్య కరచాలనం... ఢాకాలో అనూహ్య దృశ్యం

**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
ఢాకాలో కలుసుకున్న జైశంకర్, పాక్ జాతీయ అసెంబ్లీ స్పీకర్. మే నెల సైనిక ఘర్షణ తర్వాత ఇదే తొలి ఉన్నతస్థాయి పరిచయం. ఖలీదా జియా అంత్యక్రియల కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లిన నేతలు. ఇరువురి మధ్య కరచాలనం, పలకరింపులు మాత్రమేనని స్పష్టం. భేటీ ఫొటోలను అధికారికంగా విడుదల చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం.భారత్, పాకిస్థాన్ మధ్య గత కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఇరు దేశాల ఉన్నతాధికారులు చాలా కాలం తర్వాత ముఖాముఖిగా కలుసుకున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ అయాజ్ సాదిఖ్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఒకరినొకరు పలకరించుకున్నారు. గత మే నెలలో ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగిన తర్వాత ఈ స్థాయిలో ఇద్దరు నేతలు ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా బుధవారం జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఇరువురు నేతలు తమ తమ దేశాల ప్రతినిధులుగా ఢాకాకు విచ్చేశారు. ఈ సందరరేగా పార్లమెంట్ కాంప్లెక్స్‌లో వీరి మధ్య కొద్దిసేపు మాటామంతీ, కరచాలనం చోటుచేసుకుంది. ఇది అధికారిక ద్వైపాక్షిక సమావేశం కాదని స్పష్టమవుతోంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ కార్యాలయం వీరి భేటీకి సంబంధించిన ఫొటోలను అధికారికంగా విడుదల చేసింది. ఈ భేటీపై పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సెక్రటేరియట్ ఒక ప్రకటన విడుదల చేసింది. జైశంకరే స్వయంగా స్పీకర్ సాదిఖ్ వద్దకు వచ్చి కరచాలనం చేసి, తనను తాను పరిచయం చేసుకున్నారని ఆ




ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ పలకరింపుపై భారత విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేకంగా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సుమారు నాలుగు గంటల పర్యటనలో భాగంగా ఢాకాకు వచ్చిన జైశంకర్, ఖలీదా జియా కుమారుడు తారిక్ రెహమాన్‌ను కూడా కలిసి ప్రధాని మోదీ తరఫున సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన చెన్నైకి బయలుదేరి వెళ్లారు.

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు వెల్లడి. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని వెల్లడి. ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్ష. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివ ృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




## ఈ మాత్రలు వాడొద్దు... తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరిక

-కాలేయ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉండటంతో నిర?యం
-ప్రజలు వెంటనే ఆ మందుల వాడకం ఆపేయాలని సూచన
-ప్రత్యామ్నాయ మందుల కోసం వైద్యులను సంప్రదించాలి




**పల్లెవెలుగు డిసెంబర్ 31:**
నిమెసులైడ్ 100 ఎంజీ కంటే ఎక్కువ మోతాదులో ఉన్న మందులను ప్రజలు వాడొద్దని తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ మందుల తయారీ, విక్రయం మరియు పంపిణీని దేశవ్యాప్తంగా నిషేధిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.నిమెసులైడ్ అనేది నొప్పి నివారణకు వాడే నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్లామేటరీ డ్రగ్. అయితే ఇది కాలేయం (లివర్) పై విషపూరిత ప్రభావం చూపడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతోందని ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు సంప్రదింపుల అనంతరం, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద ఈ అధిక మోతాదు మందులను నిషేధించారు. కేవలం అధిక మోతాదు మందులకే ఈ నిషేధం వర్తిస్తుందని, తక్కువ మోతాదు ఫార్ములేషన్లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.ప్రస్తుతం ఈ తరహా మందులు వాడుతున్న రోగులు తక్షణం వాటిని ఆపేయాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసిం సూచించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# గల్ఫ్ దేశాల నిషేధంతో ‘ధురంధర్’ చిత్రానికి రూ. 90 కోట్ల నష్టం

-గల్ఫ్ దేశాల నిషేధంతో ‘ధురంధర్’ చిత్రానికి భారీ నష్టం
-సుమారు రూ. 90 కోట్లు కోల్పోయినట్టు ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ వెల్లడి
-సినిమాలోని పాకిస్థాన్ వ్యతిరేక కంటెంటే నిషేధానికి కారణమని సమాచారం
-నష్టాలున్నా.. ప్రపంచవ్యాప్తంగా రూ. 1100 కోట్లకు పైగా వసూళ్లు

పల్లెవెలుగు డిసెంబర్ 31:




చిత్రానికి సీక్వెల్ ‘ధురంధర్ 2’ కూడా ప్రకటించిన నిర్మాతలు. బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించినప్పటికీ, ఆర్థికంగా గట్టి దెబ్బ తగిలింది. గల్ఫ్ దేశాల్లో ఈ చిత్రంపై నిషేధం విధించడంతో సుమారు రూ. 90 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు చిత్ర ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ ప్రణబ్ కపాడియా వెల్లడించారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పాకిస్థాన్ వ్యతిరేక సందేశాలు ఉన్నాయన్న కారణంతో పలు దేశాలు దీని విడుదలకు అనుమతి నిరాకరించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈతో పాటు పాకిస్థాన్‌లో కూడా ఈ సినిమా విడుదల కాలేదు. దీనివల్ల భారీగా బాక్సాఫీస్ ఆదాయం కోల్పోవాల్సి వచ్చిందని డిస్ట్రిబ్యూటర్ తెలిపారు. ప్రణబ్ కపాడియా మాట్లాడుతూ.. “మేము కనీసం 10 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 90 కోట్లు) బాక్సాఫీస్ నష్టాన్ని చవిచూశామని భావిస్తున్నాను. ఎందుకంటే యాక్షన్ చిత్రాలు మిడిల్ ఈస్ట్‌లో బాగా ఆడతాయి. అయితే, ప్రతి దేశం యొక్క నిబంధనలను, వారి అభిప్రాయాలను మనం గౌరవించాలి” అని వివరించారు. ఇదే తరహాలో గతంలో ‘ఫైటర్’ వంటి చిత్రాలు కూడా అక్కడ విడుదల కాలేదని ఆయన గుర్తుచేశారు. ఈ నష్టాలు ఉన్నప్పటికీ, డిసెంబర్ 5న విడుదలైన ‘ధురంధర్’ ప్రపంచవ్యాప్తంగా రూ. 1,100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి రికార్డులు సృష్టించింది. 2025లో అత్యధిక ఓవర్సీస్ వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ఈ విజయంతో చిత్రబృందం ‘ధురంధర్ 2’ సీక్వెల్‌ను కూడా ప్రకటించింది. ఈ సీక్వెల్ 2026 మార్చి 19న విడుదల కానుంది.

# ప్రభాస్ ‘రాజా సాబ్’ చిత్రంలో ‘అనిత’గా రిద్ధి కుమార్... లుక్ ఇదిగో!

-ప్రభాస్, మారుతి కాంబోలో ‘ది రాజా సాబ్’
-రిద్ధి కుమార్ లుక్ విడుదల చేసిన మేకర్స్
‘-“సహజంగానే మిమ్మల్ని ఆకర్షించే వ్యక్తిత్వం ఆమెది” అంటూ ఆసక్తికర క్యాప్షన్




జనవరి 9న థియేటర్లలో సందడి చేయనున్న ‘రాజా సాబ్’. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రముఖ దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్ థ్రిల్లర్ చిత్రం ‘ది రాజా సాబ్’ నుంచి మరో ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రిద్ధి కుమార్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. ఈ సినిమాలో ఆమె ‘అనిత’ అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సోషల్ మీడియా వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకుంటూ.. “ది రాజా సాబ్ ప్రపంచం నుంచి అనితను కలవండి. సహజంగానే మిమ్మల్ని ఆకర్షించే వ్యక్తిత్వం ఆమెది” అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో భారీ అంచనాలను రేకెత్తించింది. హారర్ అంశాలకు మారుతి మార్క్ కామెడీ తోడవ్వడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ప్రభాస్ హిప్నోటైజ్ అయ్యే సన్నివేశాలు, వీటీవీ గణేశ్ తో సాగే సంభాషణలు నవ్వులు పూయిస్తాయని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది. మరోవైపు ఈ చిత్రంలో సంజయ్ దత్ ఒక ఎక్సార్సిస్ట్‌గా, హిప్నోటిస్ట్‌గా కనిపించనున్నారు. ఇక ప్రభాస్ డెమన్ (దెయ్యం) గెటప్‌లో సిగార్ తాగుతూ, తలక్రిందులుగా కూర్చున్న షాట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రభాస్ కెరీర్‌లోనే ఇది తొలి పూర్తి స్థాయి హారర్ ఎంటర్టైనర్ కావడం విశేషం. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం, కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రం 2026 జనవరి 9న థియేటర్లలో సందడి చేయనుంది.

# నాన్న పెద్దగా పట్టించుకోడు: శ్రీకాంత్ తనయుడు రోషన్




ఇప్పుడు కొత్తగా వస్తున్న యంగ్ హీరోలలో, కాస్త గట్టిగానే నిలబడే హీరోగా శ్రీకాంత్ తనయుడు రోషన్ కనిపిస్తున్నాడు. చక్కని కనుముక్కుతీరు .. హైటూ .. పర్సనాలిటీ .. ఒక హీరోకి ఉండవలసిన లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ‘ఛాంపియన్’ సినిమా చూసినవారికి రోషన్ పై మరింత నమ్మకం ఏర్పడింది. శ్రీకాంత్ మాదిరిగానే రోషన్ నిలదొక్కుకుంటాడనే టాక్ బలంగానే వినిపిస్తోంది. తాజాగా ‘గ్రేట్ ఆంధ్ర’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రోషన్ అనేక విషయాలను గురించి ప్రస్తావించాడు.

“నా చిన్నప్పటి నుంచి కూడా నాన్న కెరియర్ ను చూస్తూ పెరిగాను. సినిమాలను గురించి నాన్న ఎక్కువగా మాట్లాడతారు గానీ .. అమ్మ ఆ టాపిక్ తీసుకు రాదు. సినిమా ఇండస్ట్రీ ఎలా ఉంటుంది .. ఇక్కడ ఎలా నడుచుకోవాలి .. ఎలా మాట్లాడాలి? సక్సెస్ లు వచ్చినప్పుడు .. ఫెయిల్యూర్ లు వచ్చినప్పుడు ఎలా ఉండాలి? అనే విషయాలను నాన్న చెబుతుండేవారు. పర్సనల్ లైఫ్ దెబ్బతినకుండా సినిమాలను ప్లాన్ చేసుకోవాలని అంటుండేవారు. ఆ మాటలు గుర్తుపెట్టుకుంటాను” అని అన్నాడు. “ఇక నా దగ్గరికి వచ్చిన కథల విషయంలో నాన్న పెద్దగా జోక్యం చేసుకోరు. ఒకసారి వినేసి ఏమైనా లోపాలు ఉంటే, అక్కడ ఒకసారి చెక్ చేసుకో అని చెప్పేసి వెళ్లిపోతారు. నా నిర?యాలు నేనే తీసుకోవాలనేది ఆయన ఉద్దేశం. అలాగే ఈ జనరేషన్ కి తగినట్టుగానే నా ఆలోచనలు ఉంటాయనే నమ్మకం కూడా ఆయనకి ఉంది. ఒక వైపున ఫ్రెండ్స్ కీ .. ఒక వైపున ఫ్యామిలీకి .. మరొక వైపున సినిమాలకి నాన్న ఇచ్చే ఇంపార్టెన్స్ నాకు బాగా నచ్చుతుంది” అని చెప్పాడు.

# సంక్రాంతి బ్యూటీకి సక్సెస్ ఖాయమంటున్న ఫ్యాన్స్!

-స్పీడ్ పెంచుతున్న మీనాక్షి చౌదరి
రెండేళ్లుగా సంక్రాంతి బరిలో కనిపిస్తున్న సుందరి
-సంక్రాంతి బ్యూటీగా పెరుగుతున్న క్రేజ్
-2026 సంక్రాంతి బరిలోను దిగుతున్న భామ
-సక్సెస్ ఖాయమంటున్న ఫ్యాన్స్

పల్లెవెలుగు డిసెంబర్ 31:




హీరోయిన్ గా ఎంట్రీతోనే హిట్ కొట్టకపోతే ఆ హీరోయిన్ కెరియర్ పుంజుకోవడానికి కొంత సమయం పడుతుంది. అప్పటివరకూ నిదానంగా సినిమాలు చేస్తూ .. సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేయవలసిందే. ఈ లోగా వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరోయిన్స్ ధాటిని తట్టుకుని నిలబడాల్సిందే. మీనాక్షి చౌదరి ఆ పని చేయడం వల్లనే ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ ను సొంతం చేసుకుంది. 2026 సంక్రాంతి బరిలో ‘అనగనగా ఒక రాజు’ సినిమాతో దిగుతోంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన ఈ సినిమాతో దర్శకుడిగా ‘మారి’ పరిచయమవుతున్నాడు. 2024 - 2025 ఈ రెండేళ్లు మీనాక్షి చౌదరికి చాలానే హెల్ప్ చేశాయని చెప్పాలి. 2024లో ఆమె ఇక్కడ మహేశ్ బాబు తోను .. కోలీవుడ్ లో విజయ్ తోను సినిమాలు చేసింది. అలాగే దుల్కర్ తో ‘లక్కీ భాస్కర్’ చేసింది. ఇలా ఒకే ఏడాదిలో ముగ్గురు స్టార్ హీరోలతో చేసిన సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. మహేశ్ బాబుతో చేసిన ‘గుంటూరు కారం’ సినిమా 2024 సంక్రాంతి బరిలో నిలిచి భారీ వసూళ్లను సాధించింది. అలాగే ఈ ఏడాది సంక్రాంతికి ఆమె ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది. ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో గ్లామర్ పరంగా .. నటన పరంగా కూడా మీనాక్షి మరిన్ని మార్కులు కొట్టేసింది. సంక్రాంతి బ్యూటీగా యూత్ కి మరింత చేరువైంది. అలాంటి మీనాక్షి చౌదరి మళ్లీ ఇప్పుడు ‘అనగనగా ఒక రాజు’ సినిమాతో 2026 జనవరిలో ఆడియన్స్ ను పలకరించనుంది. గట్టిపోటీ మధ్య ఈ సినిమా విడుదలవుతోంది. సంక్రాంతి సెంటిమెంట్ ఈసారి కూడా ఆమెకి కలిసిరావడం ఖాయమనేది ఫ్యాన్స్ మాట. ఇక చైతూ జోడీగా ఆమె చేస్తున్న ‘వ ృషకర్మ’ లైన్లో ఉన్న సంగతి తెలిసిందే.

# వెంకటేశ్ గారి శ్రీమతి చెప్పిన మాటే నిజమైంది: త్రివిక్రమ్

-2001లో విడుదలైన ‘నువ్వు నాకు నచ్చావ్’
-వెంకటేశ్ సరసన సందడి చేసిన ఆర్తి అగర్వాల్
-అప్పట్లో భారీ విజయాన్ని సాధించిన సినిమా
-ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్న త్రివిక్రమ్ - రవికిశోర్
రేపు రీ రిలీజ్ అవుతున్న సినిమా

పల్లెవెలుగు డిసెంబర్ 31:




వెంకటేశ్ - ఆర్తి అగర్వాల్ జంటగా నటించిన ‘నువ్వు నాకు నచ్చావ్’ సినిమా అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్. త్రివిక్రమ్ కథ - మాటలు అందించిన ఈ సినిమాకి, విజయ్ భాస్కర్ దర్శకత్వం వహించారు. 2001 సెప్టెంబర్ 6వ తేదీన విడుదలైన ఈ సినిమా, భారీ వసూళ్లను రాబట్టింది. అలాంటి ఈ సినిమాను జనవరి 1వ తేదీన రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమాను గురించిన విషయాలను నిర్మాత స్రవంతి రవికిశోర్ - త్రివిక్రమ్ ముచ్చటించుకున్నారు. “ సిరివెన్నెల గారు రాసిన పాటలు ఈ సినిమాకి ప్రాణం పోశాయి. అన్ని పాటలు ఆయన రాస్తున్నప్పుడు నేను అక్కడే ఉన్నాను. అలా ఎక్కువ రోజులు పాటు ఆయనకి సన్నిహితంగా ఉండే అవకాశం నాకు లభించింది. తనకి డబ్బులు వస్తున్నాయి గదా అని సిరివెన్నెల ఎలా అంటే అలా పాటలు రాసేవారు కాదు. ఏదైనా ఒక సందర్భంలో అక్కడ పాట ఇమడదు అనిపిస్తే ఆ విషయాన్ని వెంటనే చెప్పేసేవారు. కథను పాటలో అందంగా చెప్పడం నిజంగా ఆయన గొప్పతనమే” అంటూ ఆయన సిరివెన్నెలను తలచుకున్నారు. ఇక త్రివిక్రమ్ మాట్లాడుతూ .. “ఈ సినిమాకి సంబంధించిన ఒక ప్రివ్యూను రామానాయుడిగారి ఫ్యామిలీ కోసం వేశాము. అప్పుడు మీరు .. నేను .. విజయ్ భాస్కర్ గారు కూడా ఉన్నాము. సినిమా చూసిన తరువాత వెంకటేశ్ గారి శ్రీమతి ఒక మాట చెప్పారు. ‘ఇప్పుడు మనమందరం కూడా ఎప్పుడు మనసు బాగో లేకపోయినా ఎలా ‘గుండమ్మ కథ’ను చూస్తున్నామో, నెక్స్ట్ జనరేషన్ వాళ్లు కూడా మళ్లీ మళ్లీ ఈ సినిమాను చూస్తారు’ అని అన్నారు. ఇప్పుడు అందరూ ఆ మాటనే అంటూ ఉంటే, వెంకటేశ్ గారి శ్రీమతి ఆ రోజున చెప్పిన మాటలే నాకు గుర్తుకు వస్తుంటాయి” అని అన్నారు.

# శివాజీ వ్యాఖ్యలపై నేను స్పందించకపోవడానికి కారణం ఇదే: నవదీప్

-మహిళల వస్త్రధారణపై శివాజీ వ్యాఖ్యల దుమారం
-పక్కనే ఉన్న మీరు ఎందుకు ఆపలేదని నవదీప్ కు ఒక విధ్యార్థి ప్రశ్న
-మాట్లాడే స్వేఛ్ఛ అందరికీ ఉంటుందని నవదీప్ సమాధానం




‘దండోరా’ ప్రీ-రిలీజ్ ఈవెంట్ సందర్భంగా శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. మహిళల వస్త్రధారణపై ఆయన చేసిన వ్యాఖ్యలపై నటి అనసూయ, సింగర్ చిన్మయి వంటి వారు తీవ్రంగా రియాక్ట్ అయ్యారు. అయితే, ఆ సందర్భంలో వేదికపై ఆయన పక్కన ఉన్న మరో నటుడు నవదీప్ ఎందుకు మౌనంగా ఉన్నారు, శివాజీని ఎందుకు ఆపలేదు అనే ప్రశ్నలు ఆయనకు ఎదురయ్యాయి. వీటికి ఆయన సమాధానం ఇచ్చారు. ‘దండోరా’ సక్సెస్ మీట్‌లో విద్యార్థులతో జరిగిన చిట్ చాట్‌లో నవదీప్ స్పందించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థి నేరుగా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ... “వేదికపై ఒక వ్యక్తి తన అభిప్రాయాలను పంచుకుంటున్నప్పుడు మధ్యలో అడ్డుపడటం సరైనది కాదు. అది సంస్కారం అనిపించదు. శివాజీ గారు పరిశ్రమలో నాకు కంటే చాలా సీనియర్, 30 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉంటున్నారు. ఆయనకు ఒక విషయంపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. అందుకే ఆ సమయంలో నేను మౌనంగా ఉన్నాను. మాట్లాడే స్వేఛ్ఛ అందరికీ ఉంటుంది” అని చెప్పారు.

# అందుకే ‘వడ్డే నవీన్’ సినిమాలను పక్కన పెట్టేశాడట!




కెరియర్ ఆరంభంలో పడిన వరుస హిట్లు
ఆ తరువాత దక్కని విజయాలు .ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న గ్యాప్ కొత్త ఏడాదిలో రీ ఎంట్రీ ఇస్తున్న హీరో?. వడ్డే నవీన్ .. 1990లలో వరుస హిట్లు ఇచ్చిన హీరో. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ తనయుడే నవీన్. సొంత బ్యానర్లో భారీ విజయలను అందుకున్న రమేశ్, ఆ తరువాత తన తనయుడు నవీన్ ను హీరోగా పరిచయం చేశారంటూ, ఆనాటి సంగతులను ‘ట్రీ మీడియా’వారితో దర్శకుడు నందం హరిశ్చంద్రరావు పంచుకున్నారు. నవీన్ కెరియర్ ను గురించి ఆయన ప్రస్తావించారు.”నేను వడ్డే రమేశ్ .. దాసరిగారు కలిసి చేసిన సినిమాలకి పనిచేశాను. అందువలన నవీన్ ఫ్యామిలీ గురించి నాకు బాగా తెలుసు” అని ఆయన అన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 01-01-2026

# 2026 ఆటలే ఆటలు

### -చదరంగంలో మళ్లీ వెలగాలని..




గతేడాది చదరంగంలో భారత్ అదుతే ఫలితాలు రాబట్టింది. మహిళల చెస్ వరల్డ్‌కప్‌లో దివ్యా దేశ్‌ముఖ్ చాంపియన్‌గా నిలవగా, కోనేరు హంపి రన్నరప్ ట్రోఫీ అందుకుంది. ఇక, ఏడాది ఆఖర్లో జరిగిన ఫిడే ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిపలో హంపి కాంస్యం, యువ ఆటగాడు అర్జున్ ఇరిగేసి రెండు కంచు పతకాలతో సత్తాచాటారు. చెస్‌లో మన ఆధిపత్యాన్ని చాటిచెప్పేందుకు కొత్త ఏడాదిలో క్యాండిడేట్స్, చెస్ ఒలింపియాడ్, వరల్డ్ చెస్ చాంపియన్‌షిపలాంటి మెగా టోర్నీలు సిద్ధంగా ఉన్నాయి.

### క్రీడా క్యాలెండర్

క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, హాకీ, చదరంగం.. ఇలా 2026లో ఆటలే ఆటలు.. ప్రపంచ టోర్నీల సందడే సందడి! క్రికెట్‌లో భారత పురుషుల యువ, సీనియర్ జట్లు ప్రపంచకప్‌లో సమరానికి సన్నద్ధమవుతున్నాయి. భారత్ వేదికగా టీ20 ప్రపంచకప్‌తో ఈ క్రీడా సీజన్‌కు ఘనమైన ఆరంభం లభించనుంది. బ్యాడ్మింటన్‌లో జోరు కొనసాగించేందుకు ప్రపంచ చాంపియన్‌షిప.. లిఫ్టర్లు, షూటర్లు సత్తా చాటేందుకు ఆసియా చాంపియన్‌షిప, టీటీ క్రీడాకారులకు డబ్ల్యూటీటీ స్టార్ కంటెండర్.. ఇలా ఎన్నో ఈవెంట్ల ఆతిథ్యానికి భారత్ ముస్తాబవుతోంది. ఇవే కాదు.. ఇంకా ఎన్నో క్రీడలు, మరెన్నో పోటీలు..వ్యక్తిగత ప్రతిభ చాటే ఈవెంట్లు, జట్టుగా కలిసి తలపడే టోర్నీలు.. ఇలా భారత్‌తో పాటు విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల్లో క్రీడా సంబరాన్ని అందించేందుకు కొత్త ఏడాది ముస్తాబైంది. ఇక, ఆటగాళ్లు బరిలోకి దిగి విజయాలు అందుకోవడమే ఆలస్యం. మరింకేం.. ఫుల్‌జోష్‌తో ఉన్న ఈ ఏడాది క్రీడా క్యాలెండర్‌పై ఓ లుక్కేద్దాం.

టాటా స్టీల్ చెస్ (జనవరి 16-ఫిబ్రవరి 1: నెదర్లాండ్స్)బీ ఫిడే క్యాండిడేట్స్ టోర్నీ (మార్చి 28 - ఏప్రిల్ 15: సైప్రస్)బీ చెస్ ఒలింపియాడ్ (సెప్టెంబరు 4-17: ఉజ్బెకిస్థాన్)బీ ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ (గుకేష క్యాండిడేట్స్ విజేత: షెడ్యూల్

### క్రికెట్‌లో మూడు ప్రపంచకప్‌లు

కొత్త ఏడాది పూర్తిగా క్రికెట్ పండుగ అని చెప్పుకోవచ్చు. ఈ బ్యాటు, బంతి క్రీడలో భాగంగా మూడు ప్రపంచకప్‌లు అభిమానులను కనువిందు చేయనున్నాయి. జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న అండర్-19 50 ఓవర్ల ప్రపంచకప్‌తో పాటు పురుషుల, మహిళల టీ20 ప్రపంచకప్‌లు ఈ ఏడాదిలోనే జరగనున్నాయి. ఈ మెగా టోర్నీలతో పాటు ఇతర జట్లతో టీమిండియా తలపడే వన్డే, టీ20, టెస్టు సిరీసలు.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఎలాగూ ఉంటాయి. మహిళల ప్రీమియర్ లీగ్ (జనవరి 9 - ఫిబ్రవరి 5)బీ అండర్-19 వన్డే ప్రపంచకప్ (జనవరి 15 - ఫిబ్రవరి 6: జింబాబ్వే, నమీబియా)బీ పురుషుల టీ20 ప్రపంచకప్ (ఫిబ్రవరి 7-
మార్చి 8: భారత్, శ్రీలంక)బీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (మార్చి 26- మే 31)బీ
మహిళల టీ20 ప్రపంచకప్ (జూన్ 12- జులై 5: ఇంగ్లండ్).

# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. జట్టులోకి షమీ రీఎంట్రీ..!



టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ.. గత కొంత కాలంగా జట్టుకు దూరమైన విషయం తెలిసిందే. అయితే టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు భారత్.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇందులో షమీని ఎంపిక చేయనున్నట్లు సమాచారం. టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ.. చాలాకాలంగా జట్టులో అందుబాటులో లేడు. చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కనిపించాడు. మార్చి 9న న్యూజిలాండ్‌తో టీమిండియాకు జరిగిన ఫైనల్ మ్యాచులో బౌలింగ్ చేశాడు. అనంతరం ఫిట్‌నెస్ సమస్యల కారణంగా తుది జట్టుకు షమీ దూరమైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఏ టోర్నీలో.. ఏ ఇతర ఫార్మట్‌లోనూ అతడిని సెలక్టర్లు ఎంపిక చేయలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం రాణిస్తున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇది జనవరి 11 నుంచి స్వదేశంలోనే ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు షమీని సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. 'మహ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ నడుస్తుంది. అతడి నైపుణ్యం మీద ఎలాంటి అనుమానమూ లేదు. కానీ అతడి ఫిట్‌నెస్ గురించే ఆందోళన అంతా. న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు ఒకవేళ అతడు ఎంపికైనా ఆశర్యపోవాల్సిన పని లేదు. అలాగే వన్డే ప్రపంచ కప్ 2027లో కూడా అతడు ఆడే అవకాశాలు లేకపోలేదు' అని బీసీసీఐ వర్గాలు అంటున్నాయి.

### -కెరీర్ ఇలా..

వన్డే ప్రపంచ కప్ 2023లో మహ్మద్ షమీ అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023 ఫైనల్ తర్వాత అతడు టెస్టు మ్యాచులు కూడా ఆడటం లేదు. అలాగే షమీ టీ20ల్లో చివరిసారిగా ఫిబ్రవరిలో ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచులో కనిపించాడు. బీసీసీఐ ఇటీవల ప్రకటించిన టీ20 ప్రపంచ కప్ 2026 జట్టులోనూ షమీ చోటు దక్కించుకోలేకపోయాడుదప్రస్తుతం జరుగుతున్న దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో షమీ రాణిస్తున్నాడు. ఇప్పటి వరకు అతడు మూడు మ్యాచుల్లో 6 వికెట్లు పడగొట్టాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ బెంగాల్ తరఫున ఆడుతూ.. ఏడు మ్యాచుల్లో 16 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వనున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహ్మద్ షమీని ఎంపిక చేసే అవకాశముందని సమాచారం.

# షట్లర్లకు కలిసి రావాలని..



నిరుడు బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్లకు ఆశించిన ఫలితాలు రాలేదు. సింగిల్స్‌లో పీవీ సింధుతో పాటు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్....నిరుడు బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్లకు ఆశించిన ఫలితాలు రాలేదు. సింగిల్స్‌లో పీవీ సింధుతో పాటు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్.. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టిలాంటి స్టార్లు కొత్త ఏడాదిలోనైనా మెరుగ్గా రాణించాలనుకుంటున్నారు. ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న ప్రపంచ చాంపియన్‌షిపతో పాటు మరికొన్ని మెగా ఈవెంట్లలో సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నారు. ఆలింగ్లండ్ చాంపియన్‌షిప్ (మార్చి 3 -8: బర్మింగ్‌హామ్)బీ థామస్, ఉబెర్ కప్ (ఏప్రిల్ 26- మే 3: డెన్మార్క్)బీ ప్రపంచ చాంపియన్‌షిప్ (ఆగస్టు 17- 23: న్యూఢిల్లీ)బీ బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్ (డిసెంబరు 9-13).

# యువ సంచలనాలు.. ప్రపంచానికి పరిచయం చేసిన 2025




2025.. ముగింపుకి వచ్చేసింది. మరికొద్ది గంటల్లో నూతన సంవత్సరం ప్రారంభం కానుంది. క్రీడా రంగంలో సీనియర్లకు ధీటుగా ఎంతో మంది యువ సంచలనాలను ఈ ఏడాది మనందరికి పరిచయం చేసింది. స్వర? పతకాలను దేశానికి అందించిన వారెవరో.. వారు సాధించిన ఘనతలేంటో చూద్దాం..భారత క్రీడా చరిత్రలో 2025 సంవత్సరం ఓ మైలురాయిగా నిలిచింది. సీనియర్లు తమ స్థాయిని చాటుతూనే ఉన్నప్పటికీ.. ఈ ఏడాది మాత్రం భయాన్ని తెలియని యువతరమే ప్రపంచ క్రీడా వేదికలను శాసించింది. క్రికెట్ పిచ్ నుంచి చెస్ బోర్డు వరకు.. భారత త్రివర? పతాకాన్ని అంతర్జాతీయ వేదికలపై గర్వంగా ఎగరవేశారు.
2025లో భారత యువ క్రీడాకారులు సాధించిన చారిత్రక విజయాలపై ఓ లుక్కేద్దాం..

### వండర్ వేవ్.. వైభవ్ సూర్యవంశీ



పాలబుగ్గల పసితనమే పోనీ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్ ప్రపంచాన్ని గజగజలాడించాడు. ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు స ృష్టించిన వైభవ్, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లో శతకం బాది టీ20 క్రికెట్‌లో అతి పిన్న వయసు సెంచరీ హీరోగా నిలిచాడు. అండర్-19 వన్డేల్లో 52 బంతుల్లో 143 పరుగులతో వేగవంతమైన సెంచరీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 61 బంతుల్లో 108 పరుగులు.. తాజాగా విజయ్ హజారే ట్రోఫీలో 33 బంతుల్లో సెంచరీ.. ఇలా రికార్డుల వరద పారించాడు. ఈ ప్రతిభకు గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారంతో సత్కరించారు.

### 'యువరాణి'.. దివ్య దేశ్‌ముఖ్

64 గడుల ఆటలో భారత సత్తాను చాటుతూ 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ ఫిడే మహిళల ప్రపంచకప్-2025ను గెలుచుకుంది. జార్జియాలో జరిగిన ఆల్ ఇండియన్ ఫైనల్లో కొనేరు హంపిని ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన నాలుగో భారత మహిళగా చరిత్రకెక్కింది.17 ఏళ్ల అనహత్ సింగ్‌స్క్వాష్‌లో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇండియన్ ఓపెన్, ఇండియన్ టూర్ ఫైనల్స్‌లో అనుభవజ్ఞురాలైన జోష్నా చినప్పాను మూడు సార్లు ఓడించింది. చెన్నైలో జరిగిన స్క్వాష్ వరల్డ్ కప్‌లో భారత్‌కు తొలి స్వర?ం అందించడంలో కీలక పాత్ర పోషించింది.



### పారా ఆర్చరీలో స్వర? చరిత్ర.. శీతల్ దేవి

చేతులు లేకుండానే బాణాన్ని ఎక్కుపెట్టే అసాధారణ ప్రతిభ గల శీతల్ దేవి , గ్వాంగ్జులో జరిగిన వరల్డ్ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర?ం సాధించి ప్రపంచాన్ని కదిలించింది. టర్కీకి చెందిన ప్రపంచ నంబర్‌వన్ ఒజ్నూర్ కూర్ గిర్డీపై 146%--%143తో విజయం సాధించింది. వ్యక్తిగత స్వర?ంతో పాటు టీమ్‌లో రజతం, మిక్స్‌డ్ ఈవెంట్‌లో కాంస్యం కూడా గెలుచుకుంది.

### జావెలిన్‌లో కొత్త ఆశ.. సచిన్ యాదవ్

టోక్యో వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 25 ఏళ్ల సచిన్ యాదవ్ 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో నాలుగో స్థానంలో నిలిచాడు. పతకం దక్కకపోయినా.. ప్రపంచ స్థాయి పోటీల్లో భారత్ నిలకడగా ఉంటుందన్న నమ్మకాన్ని పెంచాడు.

షూటింగ్ సంచలనం.. సమ్రాట్ రాణా
కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో సమ్రాట్ రాణా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో స్వర?ం సాధించి చరిత్ర స ృష్టించాడు. ఒలింపిక్ పిస్టల్ ఈవెంట్‌లో వ్యక్తిగత ప్రపంచ టైటిల్ సాధించిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కాడు.

### వరల్డ్ కప్ ఫైనల్‌లో షెఫాలి హవా

మహిళల వన్డే వరల్డ్‌కప్%--%2025 ఫైనల్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో షఫాలి వర్మ78 బంతుల్లో 87 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అర్ధశతకం చేసిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచి భారత్‌కు తొలి మహిళల వరల్డ్ కప్‌ను అందించింది.

Printed, Published&Owned by SRINIVAS THIPIRISETTY, Printed at SV OFFSET PRINTERS, Door no 7-1-133/3,Opp New Bus Stand, Hanumakonda, Warangal -506001,Published at H. NO. 1-7-434,Revenuecolony, Subedari, Hanumakonda, -506001,Telangana. Editor :SRINIVAS THIPIRISETTY, RNI NO TELTEL/2022/83462,CELL 9949426536,Email :aksharanestham2022@gmail. com